


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక : 287 | కర్నూలు | శుక్రవారం 14- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది

అమెరికాలో చదువుకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవన్న ట్రంప్

ఇది దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందన్న ట్రంప్



విదేశీ విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి రావడం తమ దేశంలోని వ్యాపారాలకు మేలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మిగతా 2లో

## పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో
# ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు

ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు




పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మిగతా 2లో

## ఈ ఏడాది చివరి నాటికి 70,000 మందికి ఉద్యోగాలు

భారత్, రష్యా మధ్య కీలక వలస ఒప్పందం

పుతిన్ భారత పర్యటనలో ఒప్పందంపై సంతకాలు



భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మరో కీలక ముందడుగు పడనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ మొదటి వారంలో భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య చారిత్రక వలస ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మిగతా 2లో

## గత వైసీపీ ప్రభుత్వం హిందువుల నమ్మకాలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించింది



- వైసీపీ అధినేత జగన్ పై ఏపీ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.
- జగన్‌పై 31 క్రిమినల్ కేసులు ఉన్నాయన్న అనురాధ
- నమ్మకం లేని వారిని టీటీడీ చైర్మన్లుగా నియమించారని మండిపాటు
- సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి నియామకాలపై తీవ్ర విమర్శ

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో' మిగతా 2లో

## 2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును
# పూర్తి చేస్తాం

కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

సీఐఐ సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే టార్గెట్

యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు.

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు.


టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు

**ఆలోచనతో రండి.. పారిశ్రామికవేత్తలు కండి**

**గత పాలనలో పరిశ్రమలు రాష్ట్రం విడిచి పారిపోయాయి**

**రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానం**

సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.



యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' మిగతా 2లో

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం



- లక్షల కోట్ల విలువైన మెడికల్ కాలేజీ భూములను కట్టబెడుతున్నారని విమర్శ
- పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ
- ప్రైవేటీకరణతో 2150 మెడికల్ సీట్లు కోల్పోతామని ఆవేదన
- డబ్బు ఆశతోనే చంద్రబాబు కుటుంబం కుట్ర చేస్తోందని ఆరోపణ

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు' మిగతా 2లో

## ప్రతీ విద్యార్థి భవిష్యత్తులో
# ఉత్తమ పౌరులుగా ఎదగాలి'

**ఈ నెల 21లోగా హాజరవుతా... సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్**

యూరప్ పర్యటన తర్వాత నవంబర్ 14న హాజరుకావాలన్న కోర్టు

తొలుత వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన జగన్

చదువు వలనే సమాజంలో గౌరవం..

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏపీ ఎస్ఎస్‌సీ-2025లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నంద్యాల విద్యార్థిని ఇష్రత్ కలిశారు.



వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏపీ ఎస్ఎస్‌సీ-2025లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నంద్యాల విద్యార్థిని ఇష్రత్ కలిశారు. దీనిలో భాగంగా ఎస్ఎస్‌సీలో 600 మార్కులకు 599 మార్కులు సాధించిన ఇష్రత్‌న్ను' మిగతా 2లో

## మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు



మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా కాన్ఫరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరై మత్స్య శాఖపై రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు.

మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మిగతా 2లో

## విశాఖ నగరాన్ని పూర్తిగా డ్రోన్లు,
# సీసీ కెమెరాల నిఘా నీడలో ఉంచాలి

**వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక నిఘా పెట్టాలి**

ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశం

ట్రాఫిక్ నియంత్రణపై ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచన

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'పార్టనర్‌షిప్ సమ్మిట్'కు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.



ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'పార్టనర్‌షిప్ సమ్మిట్'కు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు..' మిగతా 2లో

## ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదు



- ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు.
- ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు.

ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని మిగతా 2లో

## నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో
# కనీస వసతులు లేవు

వారిని పట్టించుకోకపోతే రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తా..

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తేడా లేదన్న కవిత

20 శాతం తేమ ఉన్న పత్తిని కొనాలని డిమాండ్

నల్గొండలో తన ఫ్లెక్సీల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం

జాగృతి నేతలతో పెట్టుకోవద్దని ప్రత్యర్థులకు హెచ్చరిక

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు.

రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె,జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు.

నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్లుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయో లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు.

సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు.

ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**వాటిపై మంత్రి కొమటిరెడ్డి దృష్టి పెట్టాలి**

**భూములు కొల్పోయిన రైతులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి**

**ఇదేనా బంగారు తెలంగాణ?**

**రెండు ప్రభుత్వాల పాలనలో మార్పు లేదు**



జిల్లాసుపత్రిలో నెలకు 500 డెలివరీలు జరుగుతున్నాయని అందువల్ల ఇక్కడ "ఎపిక్యూరల్" మందు ప్రవేశపెట్టాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ కు విజ్ఞప్తి చేశారు.మేము ఆసుపత్రికి సందర్శిస్తున్నామని తెలియగానే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సైతం సందర్శనకు వస్తామని అన్నారట అని ఎద్దేవా చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు మిగతా 2లో

## రూ. 10 వేల పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం



- రాష్ట్రంలో గత నెలలో కురిసిన మొంథా తుఫాన్ కారణంగా 1,17,757 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ నివేదికను సమర్పించింది.
- తుఫాన్ కారణంగా నష్టం వాటిల్లిన జిల్లాలలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారుల బృందం, దెబ్బతిన్న పంటల వివరాలను, సర్వే చేసి నివేదికను సిద్ధం చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మిగతా 2లో

## విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది

ఇతర దేశాల విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఇది దేశంలోని ఉన్నత విద్యా వ్యవస్థకు ప్రోత్సాహకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించాలనే ఆలోచనను ఆయన వ్యతిరేకించారు. అలా చేస్తే అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుందని, అది జరగకుండా చూస్తానని ఆయన అన్నారు. ఇతర దేశాల విద్యార్థులు రావడం మంచి పరిణామమని ఆయన అభివర్ణించారు. తాను ప్రపంచంతో కలిసి ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ అన్నారు.అమెరికాకు వచ్చేవారి సంఖ్యను సగానికి తగ్గిస్తే కొందరికి సంతోషం కలగవచ్చు కానీ కళాశాలలకు మాత్రం వ్యాపారం తగ్గిపోతుందని ఆయన అన్నారు. దేశీయ విద్యార్థుల కంటే విదేశీ విద్యార్థులే అధికంగా ఫీజులు చెల్లిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ఇదిలా ఉండగా, అమెరికాకు వచ్చే విద్యార్థులకు సోషల్ మీడియా వెట్టింగ్ (సోషల్ మీడియా ఖాతాల పరిశీలన)ను తప్పనిసరి చేస్తూ అమెరికా ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు.స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు."నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో కాలిపోతున్నాయి" అని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

### ఈ ఏడాది చివరి నాటికి 70,000 మందికి ఉద్యోగాలు

ఈ ఒప్పందం ద్వారా రష్యాలో భారతీయ నిపుణులకు వేలాది ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు కార్మికుల హక్కులకు చట్టబద్ధమైన రక్షణ లభించనుంది.వేగంగా అభివృద్ధి చెందుతున్న రష్యా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణ, టెక్స్‌టైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి భారత మానవ వనరులను ఆహ్వానిస్తోంది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే ఇప్పటికే రష్యాలో పనిచేస్తున్న భారతీయుల ప్రయోజనాలకు భద్రత లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి రష్యా కార్మిక మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో 70,000 మందికి పైగా భారతీయులు అధికారికంగా ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉందని అంచనా.మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న ఇండియన్ బిజినెస్ అలయన్స్ (%×దీూ%) ఈ ఒప్పందాన్ని స్వాగతించింది. ఇది ఇరు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఐబీఏ అధ్యక్షుడు సమ్మీ మనోజ్ కొత్వానీ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం, చైతన్యం గల వర్క్‌ఫోర్స్ భారత్‌లో ఉంది. అదే సమయంలో రష్యా పారిశ్రామికంగా కీలక దశలో ఉంది. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ ప్రయోజనకరం. రష్యా అవసరాలు తీరడంతో పాటు, భారత నిపుణులకు గౌరవప్రదమైన, సురక్షితమైన ఉపాధి లభిస్తుంది" అని ఆయన వివరించారు.గతంలో కొందరు భారతీయ పౌరులు నకిలీ రిక్రూటింగ్ ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందులు పడిన సంఘటనల నేపథ్యంలో ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా ఐబీఏ ప్రత్యేక చర్యలు తీసుకోనుంది. ఇందుకోసం ఇరు దేశాల ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలతో కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది. రష్యాకు వెళ్లే కార్మికులకు అవగాహన, భాషా కార్యక్రమాలు నిర్వహించడం, నైతిక నియామక పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చింది.అలాగే మాస్కోలోని భారత రాయబార కార్యాలయం, రష్యాలోని స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ పనిచేసే భారత పౌరుల సంక్షేమానికి, వారు సాఫీగా స్థిరపడటానికి పూర్తి సహకారం అందిస్తామని ఐబీఏ స్పష్టం చేసింది.

## గత వైసీపీ ప్రభుత్వం హిందువుల నమ్మకాలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించింది

విమర్శలు గుప్పించారు. జగన్‌పై 31 క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయన 16 నెలల పాటు జైలు శిక్ష అనుభవించి గత 16 సంవత్సరాలుగా బెయిల్‌పై బయట ఉన్నారని ఆమె ఆరోపించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనపై అనురాధ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల నమ్మకాలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించిందని ఆమె ధ్వజమెత్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పవిత్రతను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు.శ్రీ వేంకటేశ్వరస్వామిపై ఏమాత్రం నమ్మకం లేని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి వంటి వారిని టీటీడీ చైర్మన్లుగా నియమించారని అనురాధ అన్నారు. వారి నియామకాల ద్వారా పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేశారని ఆమె మండిపడ్డారు. హిందూ ధర్మాన్ని, సంప్రదాయాలను కాలరాసేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని ఆమె ఆరోపించారు.

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం

చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని, లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం వంద రూపాయలకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "50 ఎకరాల మెడికల్ కాలేజీ భూముల ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యేందుకు అవకాశం లభిస్తుంది. కానీ, కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల రాష్ట్రం సుమారు 2150 మెడికల్ సీట్లను కోల్పోతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.పులివెందులలో 50 సీట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయినా, చంద్రబాబు అడ్డుపడి నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు లేఖ రాశారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. గతంలో వైఎస్ జగన్ 'నాడు%-%నేడు' కింద ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు అవన్నీ మూలన పడ్డాయని అన్నారు."రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటైతే ఏటా 4500 సీట్లు అదనంగా వస్తాయి. ఐదేళ్లలో 30 నుంచి 40 వేల మంది వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. ఇంతటి ప్రయోజనాన్ని దెబ్బతీస్తూ, కేవలం డబ్బు ఆశతోనే చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులు, మంత్రులు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు" అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు.

## ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతున్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీ రఘునందన్ రావు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు.

### రూ. 10 వేల పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం

రాష్ట్రంలో గత నెలలో కురిసిన మొంథా తుఫాన్ కారణంగా 1,17,757 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ నివేదికను సమర్పించింది.తుఫాన్ కారణంగా నష్టం వాటిల్లిన జిల్లాలలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారుల బృందం, దెబ్బతిన్న పంటల వివరాలను, సర్వే చేసి నివేదికను సిద్ధం చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఒక ప్రకటనలలో పేర్కొంటూ రాష్ట్రంలో 33 శాతానికి పైగా పంట నష్టం జరిగిన వివరాలు సేకరించడం జరిగిందని, 27 జిల్లాలలోని 1,22,142 మంది రైతులకు చెందిన 1,17,757 ఎకరాలలో నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్?డిఆర్?ఎఫ్? కింద ఇసుక మేటలకు రూ. 7285 ఎకరానికి, నీటిపారుదల కింద సాగైన పంటలకు ఎకరానికి రూ. 6880 , వర్షాధార పంటలకు రూ. 3440 తోటలకు ఎకరానికి రూ. 9106 చొప్పున మొత్తం రూ. 70 కోట్ల నిధులు రాష్ట్రానికి నిధులు కేటాయించాల్సి ఉందన్నారు.

# 2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్‌ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామికవేత్తలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్‌ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు. టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

గత పాలనపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు.గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించారని, ఆ డబ్బు ఉండి ఉంటే ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ పాలసీ తెచ్చినా దేశంలో మొదట అమలు చేసేది ఏపీనే అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తుండగా, మంత్రి లోకేశ్ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో సంపద సృష్టించి, అందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆలోచనలే ఇప్పుడు ఆస్తి. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతులు కూడా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలి," అని పిలుపునిచ్చారు. ఎంఎస్‌ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని, పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమలు, సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం. కనిగిరి ఇకపై కనకపట్నం అవుతుంది. కరవు పీడిత ప్రాంతాలైన కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు గోదావరి జలాలను కూడా తీసుకొస్తాం. 2019లో మేం అధికారంలోకి రాకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది," అని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఇలాంటి కష్టాలు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.మాకు కూడా పదేళ్లు అధికారమిస్తారు. ఈ పదేళ్లలో 100 ఏళ్లకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రచించి ముందుకు తీసుకెళ్తాం. 2004-14 వరకు జరిగి ఆ తర్వాత ఆగిపోయిన అభివృద్ధిని 2024-34 మధ్య కొనసాగిస్తాం. ఇప్పటికి రెండేళ్లయింది. ఇంకో ఎనిమిదేళ్లలో అన్నీ పూర్తి చేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఓ హోటల్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్-2047ను వచ్చే నెలలో ఆవిష్కరిస్తామన్నారు. ఆ తర్వాత విలేకరుల ప్రశ్నలకు సీఎం బదులిచ్చారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు బాధ్యులెవరో నిగ్గుతేల్చేందుకు ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే బీఆర్‌ఎస్ నేతలు మాపై ఆరోపణలు చేశారు. అందుకే దీనిపై అసెంబ్లీలో చర్చించి ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాం. కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లోనే నిందితులను జైల్లో పెడతామని కిషన్‌రెడ్డి అన్నారు. కానీ ఇప్పటికి 3 నెలలైనా విచారణ ఇంకా మొదలుకాలేదు. సీబీఐ కాళ్లకు బంధం వేస్తున్నదెవరో మీరే (మీడియా) తేల్చాలి. నేను ఇవ్వాల్సింది ప్రతి విద్యార్థికి రూ. 35 వేలే. కానీ కాలేజీలు రూ. లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. యాజమాన్యాల కోరికలు తీర్చలేదనే పగతో కళాశాలలు బంద్ చేస్తామంటున్నారు. బంద్ చేస్తే పిల్లలు నష్టపోయే విద్యాసంవత్సరాన్ని ఎవరు తెచ్చిస్తారు? బంద్ బందూకుల వల్ల సమస్య పరిష్కారం కాదు. రూల్ బుక్ ప్రకారం ఏం చేస్తున్నారో చూద్దాం. మీడియా, విజిలెన్స్, కళాశాలల యాజమాన్యాలతో నిజనిర్ధారణ చేద్దాం. 100 శాతం కరెక్టుగా ఉందని ఈ కమిటీ నిర్ధారిస్తే ఆ కళాశాల కోసం తల తాకట్టు పెట్టయినా ఆ రోజే 100 శాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తా.

# నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు లేవు

ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు.నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్ళుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయో లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని, ఐసీయూలో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూదాన్ భూములను ఎందుకు వెనక్కి తీసుకోలేదని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ఏపీ చేతుల్లో ఉంటే, ఎడమ కాలువను కేంద్రం చేతుల్లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని, దానికోసం జాగృతి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు పండించిన పత్తిలో 20 శాతం తేమ ఉన్నప్పటికీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అంతకుముందు, కవిత పర్యటనను పురస్కరించుకుని జాగృతి నాయకులు నల్గొండ పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అయితే, మున్సిపల్ అధికారులు వాటిని రాత్రికి రాత్రే తొలగించడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు, మంత్రి కోమటిరెడ్డికి ఎలాంటి పంచాయతీ లేదు. అయినా నా ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?" అని ఆమె మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి అరెస్ట్ చేసిన జాగృతి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాను ప్రజా సమస్యలపై పోరాడేందుకే నల్గొండ వచ్చానని, రాజకీయాలు చేసేటప్పుడు బలమైన అభ్యర్థులనే బరిలో దింపుతామని అన్నారు. "జాగృతి నాయకులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు" అని కవిత వ్యాఖ్యానించారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న కిష్టరాంపల్లి, నక్కలగండి ప్రాజెక్ట్ ల భూ నిర్వాసితుల గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని ఈ భూనిర్వాసితులను పట్టించుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలితే నల్గొండ జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ మంత్రిగా ఉన్నా, మరో సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ నల్గొండ జిల్లాలో మాట్లాడిన కవిత.. గతంలో కేసీఆర్?ను లక్ష తిట్లు తిట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. నల్లగొండ అంటేనే పోరాటాల పురిటిగడ్డ అని సాయుధ రైతాంగ పోరాటంలో.. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలోనూ ఈ జిల్లా కీలక పాత్ర పోషించిందన్నారు. కృష్ణా జలాలపై ఆధారపడి ఉన్న ఈ ప్రాంతానికి నాగార్జునసాగర్ కూతవేటు దూరంలో ఉన్నా సాగు, తాగు నీరు లేదని విమర్శించారు.కాంగ్రెస్ వచ్చి రెండేళ్లైనా అడిగే నాథుడే లేడని అందుకే సమస్యలపై ప్రశ్నించేందుకు తెలంగాణ జాగృతి ముందుకు వచ్చిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరు గెలిచిన ప్రజలకు ఒరిగేది ఏమీలేదుని ఈ ఉప ఎన్నిక ఫలితంలో 4 వేల పెన్షన్ రాదు. వారి తలరాతలు మారవని కవిత అన్నారు. పత్తి రైతుల గోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని 20 శాతం తేమ శాతం ఉన్నా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఆసుపత్రిలో రోజువారు ఖర్చులకు డబ్బులు లేని పరిస్థితి ఉందని కవిత విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలోనూ వైద్యం అందిస్తున్న డాక్టర్లు, నర్సులకు మొక్కాలని కవిత అన్నారు. ఎన్ఐసీయూలో పసి పిల్లలకు సరైన సదుపాయాలు లేకుంటే ఆసుపత్రి మేనేజ్మెంట్ కమిటీ ఏం చేస్తోందని నిలదీశారు. జిల్లాసుపత్రిలో నెలకు 500 డెలివరీలు జరుగుతున్నాయని అందువల్ల ఇక్కడ "ఎపిక్యూరల్" మందు ప్రవేశపెట్టాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహా కు విజ్ఞప్తి చేశారు.మేము ఆసుపత్రికి సందర్శిస్తున్నామని తెలియగానే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సైతం సందర్శనకు వస్తామని అన్నారట అని ఎద్దేవా చేశారు. మా కార్యకర్తలు పెట్టిన హోర్డింగులు, బ్యానర్లు పెడితే అరెస్టు చేశారట. వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలోవెయ్యి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం320 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారని కవిత విమర్శించారు.

## విశాఖ నగరాన్ని పూర్తిగా డ్రోన్లు, సీసీ కెమెరాల నిఘా నీడలో ఉంచాలి

సదస్సు భద్రతా ఏర్పాట్లపై ఆమె నిన్న ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సదస్సుకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని మంత్రి స్పష్టం చేశారు సదస్సు జరిగేన్ని రోజులు విశాఖ నగరాన్ని పూర్తిగా డ్రోన్లు, సీసీ కెమెరాల నిఘా నీడలో ఉంచాలని ఆమె సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అగ్నిమాపక బృందాలు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సర్వసన్నద్ధంగా ఉంచాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అన్ని ప్రభుత్వ శాఖల మధ్య పూర్తి సమన్వయం ఉండేలా చూడాలని కోరారు.సమ్మిట్ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని మంత్రి అనిత తెలిపారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి, సదస్సు ప్రశాంతంగా ముగిసేలా బాధ్యత తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.మరో రెండ్రోజుల్లో విశాఖపట్నంలో సీఐఐ పార్ట్నర్ షిప్ సదస్సు -2025 జరగనుంది. నవంబర్ 14,15 తేదీల్లో ఈ సదస్సు జరగనుండగా.. హోంమంత్రి అనిత పోలీస్ ఉన్నతాధికారులు, ఫైర్ సేఫ్టీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రముఖులు, ప్రతినిధులు ఉండే హోటల్స్ వద్ద భద్రతను పెంచాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ అధికారులకు సైతం కీలక సూచనలు చేశారు. సీఐఐ సదస్సు జరగనున్న నేపథ్యంలో నగరమంతా డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఇందుకు ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఆర్కే బీచ్, తెన్నేటి పార్కు, రుషికొండ తీరాల్లో గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, సోషల్ మీడియాలో ఫేక్ వార్తలను ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.ఈ షాకింగ్ ఘటనతో దేశం ఉలిక్కిపడింది. అయితే పేలుడును ఆత్మాహుతి దాడిగా అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో స్పందించారు.ప్రస్తుతం భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ థింపూ సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ పెలుడు కుట్రకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని, కుట్ర వెనుక ఉన్నవారిని కూడా వదిలే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ప్రధాని మోడీ తీవ్ర స్థాయిలో స్పందించారు. "ఈ రోజు నేను చాలా బరువెక్కిన హృదయంతో ఇక్కడికి వచ్చాను.

## ప్రతీ విద్యార్థి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలి'

వైఎస్ జగన్ అభినందించారు. ఇష్రత్‌ను అభినందించడంతో పాటు లక్ష రూపాయిలు ప్రోత్సాహం కూడా అందించారు వైఎస్ జగన్. ఈ మేరకు వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ' ప్రతి విద్యార్థిని చదువుకున్నప్పుడే సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగాహన వస్తుంది. ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి. చదువు వలనే సమాజంలో గౌరవం లభిస్తుంది. ప్రతీ విద్యార్థి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలి' అని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.అక్రమాస్తుల కేసులో ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అభ్యర్థనను సీబీఐ కోర్టుతిరస్కరించింది. దీంతో తాను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరవుతానని ఆయన స్పష్టం చేశారు. అక్రమాస్తుల కేసు నడుస్తుండగా యూరప్ పర్యటననను వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చి షరతులు విధించింది.ఈనెల 14న సీబీఐ కోర్టు ముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని న్యాయమూర్తి గతంలో ఆదేశాలు జారీ చేశారు. జగన్ మాత్రం భద్రతా కారణాల రీత్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కోర్టులో మెమో దాఖలు చేశారు. లేకపోతే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అయినా కోర్టు విచారణకు హాజరవుతానని వెల్లడించారు.యూరప్ టూర్ లో తన ఫోన్ నంబర్ ఇవ్వకుండా మరో నంబర్ ఇచ్చారని, ఆయనకు గతంలో ఇచ్చిన బెయిల్ షరతులు ఉల్లంఘించినందున దాన్ని రద్దు చేయాలని ఇటీవల సీబీఐ కోర్టును కోరింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు మినహాయింపును తిరస్కరిస్తూ మరో మరో రోజుల గడువు ఇచ్చింది. ఈనెల 21న కోర్టుకు హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో వ్యక్తిగతంగా హాజరయ్యేందుకు జగన్ సుముఖత వ్యక్తం చేశారు.అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత జగన్ ఈ నెల 21వ తేదీలోగా హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ఎదుట హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన మెమోను జగన్ ఉపసంహరించుకున్నారు.వివరాల్లోకి వెళితే, అక్టోబర్‌లో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక నవంబర్ 14న కచ్చితంగా వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతు విధించింది. ఈ గడువు సమీపిస్తున్న వేళ, ఈ నెల 6న వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఆయన మెమో దాఖలు చేశారు.ఈ మెమోపై సీబీఐ ప్రధాన కోర్టు న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం విచారణ చేపట్టారు. జగన్‌కు మినహాయింపు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బెయిల్ షరతుల ప్రకారం ప్రతి విచారణకు ఆయన హాజరుకావాల్సిందేనని స్పష్టం చేస్తూ కౌంటర్ దాఖలు చేసింది. దీనిపై జగన్ తరఫు న్యాయవాది జి. అశోక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... హైకోర్టు గతంలోనే ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి ఇబ్బందికరమనే ఉద్దేశంతోనే మినహాయింపు కోరామని, అంతేకానీ కోర్టుకు హాజరయ్యేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు.అనంతరం, తాము ఈ నెల 21వ తేదీలోగా కోర్టు ముందు హాజరవుతామని పేర్కొంటూ కొత్త మెమో దాఖలు చేస్తున్నట్లు న్యాయవాది తెలిపారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి, గతంలో దాఖలు చేసిన మినహాయింపు మెమోను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు

నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా కాన్ఫరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరై మత్స్య శాఖపై రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి ఇప్పటి వరకు మత్స్య శాఖ ను ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వలేదని,మొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం తనకు మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.గతంలో నిర్వీర్యానికి గురైన మత్స్య శాఖను పునర్నిర్మాణం చేస్తూ తాను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి మంత్రివర్గ సమావేశంలో మత్స్య శాఖకు దాదాపుగా రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా రూ.1.40 కోట్లతో మత్స్యకారులకు బీమా కల్పించినట్లు, తెలంగాణ గోదావరి,కృష్ణా నదులు మధ్య ఉండటమే కాకుండా గొలుసు కట్టు చెరువులు ఒక గొప్ప వరం అన్నారు. ఈ నీటి వనరులు మత్స్య సంపదకు ఇది ఎంతగానో దోహద పడుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మత్స్య శాఖ క్రియాశీలకంగా మారేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణలో ఉన్న దాదాపుగా 26వేల నీటి వనరుల్లో చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వీటిల్లో 84 కోట్ల చేప పిల్లలు,10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. పారదర్శకతకు కేర్ ఆఫ్ అడ్రస్సుగా రిజర్వాయర్లలో అడిషనల్ కలెక్టర్ ,పెద్ద చెరువుల్లో ఆర్డీవో , చిన్న చెరువుల్లో తహసీల్దార్ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అంతే కాకుండా చేపపిల్లల పంపిణీ సంబధించిన వివరాలు తెలియజేస్తూ చెరువు వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అందరి సహకారంతో రాష్ట్రంలో మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.భారీగా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు ఆహారం అమలయ్యేలా చూస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, ఎన్ఎఫ్‌డీబీ సీఈఓ బెహరా,జాయింట్ సెక్రటరీ నీతు కుమారి , జాయ్ కృష్ణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఐకార్,పీవీఎన్ఆర్ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్ఞానప్రకాష్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో విస్తృత తనిఖీలు

### కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్.




**కర్నూలు, నవంబర్ 13 (శ్రీచక్ర):** ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాలతో కర్నూలు పట్టణంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ ఆవరణంలో, నెలల తరబడి బైక్ లు, కార్లు పార్కింగ్ చేసిన ప్రదేశాలలో , పార్సిల్ రవాణా కార్యాలయంలో తనిఖీలు చేపట్టామని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు డిఎస్పీ గారు కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగిలాల తో కలిసి కర్నూలు ఆర్ టిసి బస్టాండ్ లోని అనుమానితుల ప్రయాణికుల బ్యాగులు, బస్టాండ్ పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనుమానితుల కదలికలు, పార్సిల్ కార్యాలయంలో లగేజీలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112 కు గాని , డయల్ 100 కు గాని , స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని ప్రజలకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ సూచించారు.

## ఆదోని నియోజకవర్గ టిడిపి నూతన కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఏపీఎస్డీసీ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి




**ఆదోని, నవంబర్ 13 (శ్రీచక్ర):** తెలుగుదేశంపార్టీ ఆదోని నియోజకవర్గంకు సంబంధించిన నూతన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జులు, గ్రామ కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమం ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ %డ% మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారం కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఆదోని నియోజకవర్గ అబ్జర్వర్ కర్నూలు ఎం.పీ బస్తీపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురువ కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, యువ నాయకులు భూపాల్ చౌదరి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకులు మారుతి నాయుడు, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మండల అధ్యక్షులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్, నవంబర్ 13 (శ్రీచక్ర):** డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ. 34,19,232/-(ముప్పై నాలుగు లక్షల 19 వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ నిధులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత చికిత్సల కోసం మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఏదో ఒక సాకు చెబుతూ బీసీ జన గణన చేపట్టడం లేదు. బి.ఎస్.పి



**కర్నూలు, నవంబర్ 13 (శ్రీచక్ర):** రాష్ట్ర విభజన తర్వాత కూడా బీసీ జనగణన చేపట్టడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్ గురువారం ఒక ప్రకటంలో తెలిపారు. జనగణన చేపట్టాలని హైకోర్టు గతంలోనే ఆదేశించినా ప్రభుత్వం ఏదో ఒక సాకు చెబుతోంది. తమిళనాడు కర్ణాటక స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ కూడా రానున్న ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందన్నారు. ఏపీ మాత్రం ఈ విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. 2026 లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీ జన గణన వర్గీకరణ చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా సర్కార్ను ఆదేశించాలని అభ్యర్థించారు. రాజ్యాంగంలోని అధికరణలో 243%ఎ% 253 టీ ప్రకారం ఎస్సీ ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అయితే బీసీల విషయంలో జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఇవ్వడం లేదని ఇది రాజ్యాంగ విరుద్ధమని అరుణ్ కుమార్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లపై ఎలాంటి నిషేధం లేదన్నారు. 1986లో బీసీ జన గణన జరిగిందని అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ జరగలేదు అప్పటి గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఇది అన్యాయమని దీనిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూంది అన్నారు

## స్వీకరించిన ప్రతి అర్జీకి పరిష్కారం.

### ప్రజాదర్బార్ లో మంత్రి సుభాష్.




**రామచంద్రపురం, నవంబర్ 13 (శ్రీచక్ర):** ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపేలా చేస్తామని,సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రామచంద్రపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈసందర్బంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి మంత్రి సుభాష్ కు తమ తమ సమా వినతి పత్రాలు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి అర్జీను పరిశీలించి తక్షణమే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా నియోజకవర్గాలతో పాటు రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, టీడీపీ రూరల్ మండలాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు.. వేగవంతమైన పరిష్కారం

### అద్భుత ఫలితాలిస్తున్న నగరపాలక 'హెల్ప్ డెస్క్
### 148 ఫిర్యాదుల్లో 94 పరిష్కారం
### ప్రతి రోజు ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు సేవలు
### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్




**కర్నూలు, నవంబర్ 13 (శ్రీచక్ర):** నగర ప్రజలు ఎదుర్కొంటున్న సూక్ష్మ సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఇటీవలే కాలంలో పునరుద్ధరించిన 'హెల్ప్ డెస్క్' విభాగం అద్భుత ఫలితాలు ఇస్తోందని చెప్పారు. పండుగలు, సెలవు దినాలతో సహా ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సేవలందిస్తున్న ఈ విభాగం, మేనేజర్ యన్.చిన్నరాముడు పర్యవేక్షణలో ముగ్గురు సిబ్బందితో సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారి మరమ్మత్తులు, ముళ్ల తొలగింపు, తాగునీటి సరఫరా, జంతు బెడద వంటి అనేక చిన్నచిన్న సమస్యలను స్వీకరించి సత్వరమే పరిష్కరిస్తున్నామని కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని, చిన్న సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గడచిన నెల కాలంలో 148 ఫిర్యాదులు స్వీకరించగా, అందులో 94 సమస్యలు పరిష్కరించామన్నారు. మిగిలిన ఫిర్యాదులను కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు ఏవైనా ఫిర్యాదులు, ఇబ్బందులు ఎదుర్కొంటే 08518-221847 నంబరుకు కాల్ చేయవచ్చని లేదా వాట్సాప్ 7422992299 ద్వారా ఫిర్యాదు ఇవ్వవచ్చని కమిషనర్ సూచించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# ప్రతి అర్జీకి సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి



### హౌసింగ్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన వెరిఫికేషన్ చేయండి
### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
### మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నవంబర్ 13 (శ్రీచక్ర):** పిజిఆర్ ఎస్ లో వచ్చే ప్రతి అర్జీని గడువు లోపు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అంశాలపై ఆర్డీఓ లతో, మున్సిపల్ కమిషనర్ లతో, తహసీల్దార్లు, సర్వేయర్ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ ల పరిష్కారం పై సీఎం కార్యాలయం నుండి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అధికారులందరూ పిజిఆర్ఎస్ లో ప్రతి రోజు లాగిన్ అయి ఎట్ టూ వ్యూ అర్జీలు లేకుండా చూడాలన్నారు.. వచ్చిన అర్జీలను వచ్చినట్లుగా ఓపెన్ చేసి, వాటిని పరిష్కరించినట్లయితే ప్రాపర్ గా రెడ్రెస్సల్ చేస్తారన్నారు. హడావిడిగా బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్ళే సమయంలో పరిష్కరించాలని చూసినట్లయితే ఖచ్చితంగా ఇంప్రాపర్ గా రెడ్రెస్సల్ చేస్తారని, తద్వారా మరల రీ ఓపెన్ అవుతాయన్నారు.. రీ ఓపెన్ శాతం అనేది 0 ఉండాలని, అదే విధంగా ఇంప్రాపర్ రెడ్రెస్సల్ అసలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. నేరుగా అర్జీదారులతో హెచ్ ఓ డి లు మాట్లాడాలని, స్వయంగా ఎండార్స్మెంట్ మీరే పంపాలని చెప్పినప్పటికీ కూడా మార్పు రాలేదని, ఇప్పటినుండి ఇలా చేయకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎట్ టూ వ్యూ (లాగిన్ లో ఓపెన్ చేసి చూడని) అర్జీలు కూడా రెవెన్యూ, సర్వే లోనే ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. తుగ్గలి తహసిల్దార్ వద్ద 2, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే, కర్నూలు వద్ద 1, మండల సర్వేయర్ , కల్లూరు , కర్నూలు, వెల్దుర్తి వద్ద 1, కోడుమూరు తహసిల్దార్ వద్ద 1 ఉన్నాయన్నారు.. ఎట్ టూ వ్యూ (లాగిన్ లో ఓపెన్ చేసి చూడని) అర్జీలు ఉండకూడదన్నారు. పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ లను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ మండల తహసిల్దార్ లను, సర్వేయర్ లను ఆదేశించారు.. రీ ఓపెన్ అయి పెండింగ్ లో ఉన్న వాటిని సక్రమంగా పరిష్కరించి రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆర్డీఓ లను ఆదేశించారు.. అదే విధంగా కర్నూలు, పత్తికొండ, ఆర్డీఓ లు తహసిల్దార్ లతో సమీక్ష నిర్వహించుకుని రీ ఓపెన్ కేసులు లేకుండా చూసుకోవాలన్నారు.. ఇంటి పట్టాల కోసం చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, తహసిల్దార్ లను ఆదేశించారు. ముఖ్యంగా ఆదోని లో వెరిఫికేషన్ చేయవలసిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని, ఆదోని మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కోఆర్డినేట్ చేసుకొని అప్లికేషన్ లను వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కౌతాళం, హొళగుంద, ఎమ్మిగనూరు, పెద్ద కడబూరు, మంత్రాలయం మండలాలలో కూడా అప్లికేషన్ లు గడువు దాటి ఉన్నాయని, త్వరితగతిన వెరిఫై చేసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.. పత్తికొండ, పాణ్యం, ఆలూరు మంత్రాలయం, ఆదోని, కోడుమూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో పురోగతి ఉందని, కర్నూలు నియోజకవర్గం మాత్రం చాలా పెండింగ్ ఉందన్నారు.. బి ఎల్ ఓ ల వారిగా సమీక్ష నిర్వహించుకుని మ్యాపింగ్ లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..అన్ని నియోజకవర్గాల్లో త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఈ ఆర్వో లు, ఏ ఈ ఆర్వో లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీవో అజయ్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పిజి ఆర్ ఎస్ నోడల్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.




# పదవి అలంకారం కాదు ...ఒక బాధ్యత.



### అంకిత భావంతో పనిచేసే పార్టీ తెలుగుదేశం.
### ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి.
### నియోజకవర్గంలో 140 కోట్లతో అభివృద్ధి పనులు .
### స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం చేయాలి.
### పని చేసే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుంది.
### పార్టీ క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం..
### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.





**రామచంద్రపురం, నవంబర్ 13( శ్రీచక్ర):** పదవి ఒక అలంకారం కాదని.. దాన్ని బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త నిరంతరం కష్టపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ బలం కార్యకర్తలేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసినా కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గడిచిన 17 నెలల కాలంలో నియోజవర్గాన్ని 140 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. సుమారు 40 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రానున్న పుష్కరాలకు సుమారు 150 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపమన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల సంక్షేమం దిశగా దూసుకుపోతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే మహిళలకు కూడా తగు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని త్వరలో ఒక బస్సును ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. సభాధ్యక్షులు సత్యం మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ గ్రామాల్లో ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గౌరవం కల్పిస్తుందని, నిస్వార్ధంగా, దీక్ష దక్షతలతో, అంకితభావంతో, పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నియోజకవర్గ పరిశీలికులు కాకినాడ రామారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావులు మాట్లాడుతూ పండగ వాతావరణంలో నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్,బూత్ డివిజన్ కమిటీ చేత ప్రమాణస్వీకారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముందు స్థానిక వెల్ల బ్రిడ్జి వద్ద నుంచి మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం వరకు కొనసాగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను మంత్రి సుభాష్ ఆవిష్కరించారు. ఆయా మండలాలకు ఎన్నికైన అధ్యక్షులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కర్తవ్యాలపై నిర్దేశించారు. అనంతరం కేక కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సలాది రమేష్, పార్లమెంట్ కోఆర్డినేటర్ పలివెల ప్రకాష్, పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన మండల అధ్యక్షులు వీరే. రామచంద్రపురం టిడిపి పట్టణ అధ్యక్షులుగా ఉండవల్లి రామ శివ సత్యనారాయణ(శివ,) రూరల్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల అధ్యక్షులుగా చవ్వా కుల నారాయణమూర్తి,( డాక్టర్ బాబు) కె గంగవరం మండల అధ్యక్షులుగా మేడిశెట్టి రవికుమార్ లతో పాటు, క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం ఆద్యాంతం పండుగ వాతావరణం లో నిర్వహించారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం.

### కాజులూరు మండలలో 22 కేంద్రాలు ఏర్పాటు
### వ్యవసాయ అధికారి అశోక్.




**కాజులూరు, నవంబర్ 13( శ్రీచక్ర):** కాజులూరు మండల పరిధిలో లో ఖరీఫ్ సీజన్ నుండి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 22 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు కాజులూరు వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన ద్వారా విషయాన్ని తెలిపారు.ఈ సంవత్సరం కామన్ మాన్ రకాలు అయిన స్వర్ణ, ఎం టి యు1318 రకాలకు 75 కేజి ల బస్తాకు రూ 1777/- అలాగే సన్న రకం ధాన్యాలకు రూ 1792/- గా కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. కావున రైతులు తమ ధాన్యం అమ్ముటకు మండలపరిదిలో ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంప్రదించాలని ఈసందర్భంగా ఎఒ కోరారు. తేమ 17 శాతం వచ్చేలా రైతులు చూసుకుంటే ప్రభుత్వం అందించే పూర్తి మద్దతు ధర లభిస్తుందని వ్యవసాయ శాఖ తరపున ఏవో తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి అశోక్ గురువారం మండల పరిధిలో పలు గ్రామాల్లో రైతులు మాసూలు చేస్తున్న పోలార్ లోకి వెళ్లి ధాన్యపు రాసులు పరిశీలించారు.ఈసందర్భంగా ఆయా చోట్ల రైతులకు ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర విషయం వివరించారు.



## అన్న ప్రసాద వితరణ పుణ్యఫలం : డాక్టర్ చప్పిడి.





**రామచంద్రపురం,నవంబర్ 13( శ్రీచక్ర)** అన్న ప్రసాద వితరణ పుణ్యఫలమణి శ్రేష్టమైనదని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక ఎండోమెంట్స్ ఆఫీస్ వద్ద గల వినాయకుని గుడి వద్ద రామదేవు దుర్గాప్రసాద్అలై బాల త్రిపుర సుందరి కుమార్తె చిరంజీవి లహరి డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం వచ్చిన సందర్భంగా తన మొదటి నెల జీతాన్ని అన్నప్రసాద వితరణకు వినియోగించడం జరిగింది. ఇటువంటి సేవా వితరణకుకార్యక్రమాలు అందరూ అవగాహనతో ముందుకు వెళ్లాలని చిరంజీవి లహరిని డాక్టర్ చప్పిడి ఆశీర్వదించారు సుమారు 200 మందికి అన్నప్రసాద్ వితరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో హెల్త్ సంస్థ సభ్యులు కిరణ్ కుమార్, రాజీవ్, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## శిథిలమైన గ్రామీణ రోడ్లకు మహర్దశ.

### తిప్పరాజుపాలెం – కాజులూరు రోడ్డు పనులకు శంకుస్థాపన.





**కాజులూరు, నవంబర్ 13( శ్రీచక్ర):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ,పట్టణల్లో ధ్వంసమైన రోడ్లకు మహర్దశ కలుగనుందని రాష్ట్ర మంత్రి సుభాష్ తండ్రి,కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. గురువారం తిప్పరాజుపాలెం నుంచి కాజులూరు – శీలంక రోడ్డును రూ.3.10 కోట్లతో 4.8 కిలోమీటర్లు మేర నిర్మించనున్న రోడ్డుకు ఆయన అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ,పట్టణ రోడ్లకు మహర్దశ పట్టనుం దన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ శిధిలావస్థకు చేరుకుని ఇబ్బందికరంగా మారా యన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలన్నీ పూడ్చడంతోపాటు , నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగానే కాజులూరు మండలంలోని రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల మౌలిక సౌకర్యాల కల్పన పై దృష్టి సారించారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ శ్రీనివాస్, ఏ ఈ ఈ లక్ష్మీ ప్రసన్న, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, అన్యం శ్రీరామ్, తిప్పరాజుపాలెం గ్రామ సర్పంచ్ యాళ్ళ మాణిక్యంబ ఆంజనేయ వరప్రసాద్, కూటమి పార్టీ నాయకులు యాళ్ళ కృష్ణారావు ,పేపకాయల నారాయణరావు , బండారు సత్యనారాయణ, ఎన్ వీరబాబు, వి సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఒత్తిడి ఫలితమే!ఇమామ్,మౌజన్ల బకాయిలు



### సయ్యద్ గౌస్ మొహిద్దీన్.

### వైసిపి మైనార్టీ అధికార ప్రతినిధి....



**మార్కాపురం,నవంబర్ 13: శ్రీ చక్ర:** మార్కాపుర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైసిపి మైనార్టీ వర్గాలు రాష్ట్రంలోని కూటమి సర్కారుపై ఒత్తిడి తేవడం వల్లే ఇమామ్,మౌజన్లకు గౌరవ వేతనం అమలు చేశారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం న ఒక ప్రకటన లో తెలిపారు..ఈ సందర్బంగా గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూటమి సర్కారుపై ఒత్తిడి తేవకపోతే ఇమామ్,మౌజన్ల గౌరవ వేతనం నీరుగారి పోయేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ప్రజా తీర్పును గౌరవిస్తూనే ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన బాధ్యతను గురుతరంగా నిర్వహించారని ఆయన గుర్తు చేశారు..సంక్షేమం అంటేనే వైఎస్ కుటుంబమని దేశవ్యాప్తంగా పేరు ఉందని ఆయన పేర్కొన్నారు..సంక్షేమ పథకాలు అన్నది ప్రజలకు పరిచయం చేసింది దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు..ఆయన తనయుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక సంక్షేమ పథకాల దూకుడును కొనసాగించాలని గుర్తు చేశారు..ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని ఆయన తెలిపారు..

## ఇన్ఫోసిస్ కంపెనీకిఏ1గ్లోబల్ కళాశాల విద్యార్థిని ఎంపిక.



**మార్కాపురం నవంబర్ 14 శ్రీ చక్ర:** మార్కాపురం.అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన ఇన్ఫోసిస్ కంపెనీ లో స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న డి.పల్లవి అసిస్టెంట్ సిస్టం ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈమెరకు తనకు గురువారం ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. ఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని పల్లవి ను కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, డైరెక్టర్ మసూద్ అలీ బేగ్, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్, డిపార్ట్మెంట్ హెడ్ మహమ్మద్ రఫీ,డీన్ శివకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన పల్లవి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కళాశాల ప్రాంగణంలో చక్కటి విద్యను అందించారని అందువల్లనే బహుళ జాతి కంపెనీ అయిన ఇన్ఫోసిస్ లో తనకు గొప్ప అవకాశం లభించిందని దీంతో చాలా ఆనందంగా ఉన్నానని నాకు అన్ని విధాలుగా సహకరించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్,ప్రిన్సిపాల్ , ట్రైనింగ్ ప్లేస్మెంట్ సిబ్బందికి పల్లవి కృతజ్ఞతలు తెలిపారు .

## జిల్లా స్థాయి కౌశల్ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురి ఎంపిక.



**మార్కాపురం,నవంబర్ 13: శ్రీ చక్ర:** మార్కాపురం తవసంతాల విద్యావనం జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు కౌశల్ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సరైన వ్యూహం,కష్టపడి పనిచేయడం,నిరంతర సాధన, సానుకూల దృక్పథం, ప్రిపరేషన్లో సబ్జెక్ట్లపై పట్టు సాధించడం,సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ఎంతో అవసరమని,అప్పుడు మాత్రమే సరైన ఫలితాలు పొందవచ్చని రాష్ట్ర స్థాయి ప్రతిభాన్వేషణ పోటీలు కౌశల్-25 లో భాగంగా జిల్లా స్థాయికి ఎంపికయిన విద్యార్థులను,అవసరమైన సహకారం చక్కటి ప్రోత్సాహం అందించిన గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు వేణుగోపాల్ ని ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి అభినందించారు.పట్టుదలతో శ్రమించి రాష్ట్ర స్థాయిలో కూడా చక్కటి ప్రతిభని ప్రదర్శించాలని ఈ సందర్భంగా అభిలషించారు.కౌశల్ పాఠశాల కో ఆర్డినేటర్,గణిత ఉపాధ్యాయుడు వేణుగోపాల్ మాట్లాడుతూ మొత్తం ఆరు విభాగాల్లో ఆరు గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని వారు ఈనెల 27 వ తారీఖు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని,క్విజ్ విభాగంలో యస్ కె షంషీర్ జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో,రీల్స్ విభాగంలో వెంకట సాయి జిల్లా స్థాయి ద్వితీయ స్థానంలో,క్విజ్ విభాగంలో హరికిరణ్, పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో జిల్లా స్థాయి 6 వ స్థానంలో భాను సాకేత్ జిల్లా స్థాయి 5 వ స్థానంలో క్విజ్ విభాగంలో ఉమర్ జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో,పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో దారా ప్రదీప్ జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో ఎంపికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వై.సైమన్ కె.రవి శేఖర్,గణిత ఉపాధ్యాయులు ఆంజనేయులు,నాగేశ్వర్ రావు,సుబ్బారెడ్డి,వినోద్, భారతి విద్యార్థులు పాల్గొన్నారు...

# మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

### డిఆర్డిఏ పిడి నారాయణ...





**మార్కాపురం,నవంబర్ 13: శ్రీ చక్ర:** మార్కాపురం మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని డిఆర్డిఏ వెలుగు పీడీ నారాయణ కోరారు.పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల సూర్య కన్వెన్షన్ హాలులో గురువారం సాయంత్రం జె ఎం ఎల్ బి సి (జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్ కమిటీ ) సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిఆర్డిఏ వెలుగు పీడీ నారాయణ మాట్లాడుతూ బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు మంజూరు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.జిల్లాలో సుమారు 20వేల ఎస్ హెచ్ జి లకు 1600 కోట్ల రూపాయలు రుణాలను మంజూరు చేయడమే లక్ష్యంగా బ్యాంకర్లు పనిచేయాలని కోరారు.పి ఎం ఈ జి పి,పీఎం ఎఫ్ఎంఈ యూనిట్ల ఏర్పాటు కోసం మహిళలు బ్యాంకుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిశీలించి రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఈ యూనిట్లకు ప్రభుత్వం రాయితీలను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తుందని తెలిపారు.మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.స్వయం సహాయక సంఘాలలో మహిళలకు ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకునే వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు.జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి రమేష్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిచేయాలని కోరారు. బ్యాంకర్లు డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది సమన్వయంతో పనిచేసి రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు,కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ బాలక్ రామ్ మజీ,స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ హరి,బ్యాంకు మేనేజర్లు,వెలుగు మార్కాపురం ఏపీఎం పిచ్చయ్య,సీసీలు, పాల్గొన్నారు....

## ఘనంగా అమర రాజా 40వ ఫౌండేషన్ డే క్రీడల ప్రారంభోత్సవం





**తిరుపతి,నవంబరు 13(శ్రీచక్ర):** ప్రతి సంవత్సరం అమర రాజా ఫౌండేషన్ డే సంబరాలను డిసెంబర్ 20న వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఉద్యోగుల ఉత్సాహాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల భాగంగా ఈ రోజు (13.11.2025) కేవీ ఎస్ స్పోర్ట్స్ పార్క్ గ్రౌండ్ లో క్రికెట్ క్రీడల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు సంస్థ యాజమాన్యం నుండి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు:(1)శ్రీనివాసరావు ఎం.-అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్,(2)మురళి సి.-అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్,(3)మునేశ్వరనాయుడు బి.-అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్,(4)సుభాష్ ఎం.-సీనియర్ జనరల్ మేనేజర్,(5)రామమూర్తి రాయలీ -అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్,(6)కిషన్ కోనా%-%సీనియర్ జనరల్ మేనేజర్,(7)రామనకుమార్ సి.వి.-జనరల్ మేనేజర్,(8)సుధాకర్,(9)రాం భూపాల్ రెడ్డి,(10)ఈశ్వర రావు.బి(11)సత్యనారాయణ రెడ్డి,(12)శ్రీదేవి,అతిథులు క్రీడలను ప్రారంభించి ఆటగాళ్లతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన అతిథులు,ఆటగాళ్లు భద్రతను ప్రాధాన్యతగా తీసుకొని, గెలుపోటములను పక్కనపెట్టి మంచి జట్టు భావనతో ఆడాలని సూచించారు. సంస్థ ఉద్యోగులలో ఉత్సాహాన్ని నింపే ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం మేనేజ్మెంట్ (నిర్వహణా వర్గం) యొక్క సానుకూల దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.తదుపరి కార్యక్రమంలో ఆటగాళ్లు,జట్టు కెప్టెన్లతో పరిచయం అనంతరం, అతిథులు ప్రదర్శన మ్యాచ్ ఆడి ఆటగాళ్లలో ఉత్సాహాన్ని రేకెత్తించారు. క్రీడలలో: ఆర్కిడ్ జట్టు %-% ట్యూలిప్ జట్టుపై 48 పరుగుల తేడాతో విజయం సాధించింది.రెండో మ్యాచ్లో హిబిస్కస్ జట్టు -లిల్లీ జట్టుపై 86 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.ఈ కార్యక్రమానికి 40వ ఫౌండేషన్ డే చైర్పర్సన్ జి.మంజునాథ్, కో-చైర్పర్సన్ డి.చంద్రబాబు, అలాగే క్రీడలు మరియు ఆటల సమన్వయకర్త రాటకొండ భరత్ హాజరై విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అరణియార్ లో ఏడు సార్లు చేప పిల్లలు వదలడం అదృష్టంగా భావిస్తున్నా

### మత్స్య కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి



**పిచ్చాటూరు,నవంబరు 13(శ్రీచక్ర):** అరణియార్ రిజర్వాయర్ లో వరుసగా ఏడు సార్లు చేప పిల్లలు వదలడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంతోషం వ్యక్తం చేశారు.గురువారం ఉదయం పిచ్చాటూరు అరణియార్ పాత గేట్ల వద్దకు ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని, అధికారులు, మత్స్య కార్మిక సంఘం నేతలతో కలిసి 6 లక్షల చేప పిల్లలను తొలివిడతగా జలాశయంలో వదిలారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మత్స్య కార్మికులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మించిన నాటి నుండి వరుసగా ఏడు ఏళ్ల పాటు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం, ప్రతి ఏటా 10 లక్షలు చొప్పున ఇప్పటి వరకు 66 లక్షల చేప పిల్లల వదిలి రికార్డు సృష్టించిన ఘనత తనకు దక్కడం సంతోషంగా ఉందన్నారు.ఈ ఏట వదలాల్సిన మిగిలిన 4 లక్షలు చేప పిల్లలు సైతం ఈ నెల 18 తరువాత జలాశయంలో వదలనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఇలా ప్రాజెక్టులో చేపలు పెంపకం వల్ల ద్వారా ప్రత్యక్షంగా 2 కుటుంబాలకు, మరోక్షంగా మరో వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి కలుగుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు.వరదలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ పొందిన మత్స్యకార్మిక కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులను మంజూరు అయ్యిందని, వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శాంతి, స్థానిక తహశీల్దారు సుబ్రమణ్యం లను ఎమ్మెల్యే ఆదేశించారు.అలాగే తమకు సబ్సిడీకి వలలు, బోట్లు, సైకిళ్లు పంపిణీ చేయాలని అరణియార్ మత్స్య కార్మికులు ఎమ్మెల్యే ఆదిమూలం ఎదుట ఏకరువు పెట్టారు. అధికారుల ద్వారా తప్పక నివేదిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జైకా నిధులతో అరణియార్ ఆధునికీకరణ : ఎమ్మెల్యే జపాన్ ఇండస్ట్రీస్ కో ఆపరేటివ్ అసిస్టెన్స్(జైకా) నిధులు రూ.35 కోట్లతో గతంలో ప్రారంభించిన పనులు పదిశాతం మాత్రమే పూర్తి చేసి కాంట్రాక్టర్ చేతులెత్తేశారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.ఇంకా రూ.28 కోట్లు మిగిలి ఉందని, గత కాంట్రాక్ట్ ను రద్దు చేసి,ఈ నిధులకు మళ్లీ టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ ప్రక్రియ పై దృష్టి సారించాలని, అరణియార్ ను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి ఈ ప్రాంత అన్నదాతలను, మత్స్య కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శాంతి, ఎఫ్.డి.ఓ మధుసూదన్, అంజర్వర్ పి. రవికుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు రత్నం, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసులు, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి,అరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, అరణియార్ మత్స్య కార్మిక సంఘం చైర్మన్ ఎత్తిరాజు రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## గ్రామాల్లో ఇంటింటి నుండి చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

### గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకూడదు

### వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి





**కర్నూలు, నవంబర్ 13 (శ్రీచక్ర):** గ్రామాల్లో ఇంటింటి నుండి చెత్త సేకరణ సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఈవోఆర్డీలను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, డిపివో, డివిజనల్ పంచాయతీ అధికారులతో కలెక్టర్ కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలు, తాగు నీరు, పారిశుధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ అంశంపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించడం జరుగుతోందన్నారు. కోసిగి, ఆదోని, ఎమ్మిగనూరు, కౌతాళం, ఆస్పరి మండలాలు చివరి 5 స్థానాల్లో ఉన్నాయని, చెత్త సేకరణ సక్రమంగా జరగాలని కలెక్టర్ ఆయా మండలాల ఈవోఆర్డీ లను ఆదేశించారు.. జిల్లాలోని అన్ని మండలాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 63 సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ లను త్వరితగతిన పూర్తి చేయాలని డిపివో ను ఆదేశించారు. అలాగే పట్టణాల్లో కూడా ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పట్టణాల్లో వీధి కుక్కలకు, వ్యాక్సినేషన్, శస్త్రచికిత్సలు చేయించాలన్నారు. మండలాల్లో కూడా ఈ ప్రక్రియలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండకూడదని కలెక్టర్ గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. ఆలూరులో నీటి సమస్య ను ప్రస్తావిస్తూ నీరు వృధా కాకుండా అన్ని కాలనీలకు నీటిని సమానంగా పంపిణీ చేసేలా చూడాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు, లైన్ మెన్ లకు ఈ అంశంపై బాధ్యతగా వ్యవహరించేలా ఆదేశాలు జారీ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వాటర్ ట్యాంకుల వద్ద పరిశుభ్రత ఉండేలా చూడాలన్నారు. జల్ జీవన్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఆయా మండలాల్లో FSTP ల ఏర్పాటుకు భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆర్డీవో లను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇంకా 3033 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందని, గోనెగండ్ల, ఆదోని, పెద్ద కడుబూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆలూరు మండలాల్లో ఎక్కువ పెండింగ్ ఉందని, వీటిని త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ ఆయా మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. అలాగే పీఎం ఏవై కింద కూడా 7 వేల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయని, గూడూరు,మంత్రాలయం, ఆదోని, కోసిగి, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, కర్నూలు మండలాల్లో ఎక్కువ పెండింగ్ ఉందని, లబ్దిదారుల్లో అవగాహన కల్పించి మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా మోటివేట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో ప్రతి రోజూ సమీక్షలు నిర్వహించుకుని పురోగతి చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హొళగుంద లో 10 కాంప్లెక్స్ లు సైట్ ఫీజిబిలిటీ లేక పెండింగ్ లో ఉన్నాయని ఆర్ డబ్ల్యూఎస్ ఏ ఈ చెప్పడంతో వారం లోపు సైట్స్ ఇస్తామని, వెంటనే మొదలు పెట్టి వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఆయా మండలాల్లో మరుగుదొడ్లు ఎన్ని అవసరమో సర్వే చేసి వచ్చే నెల 10 వ తేదీ లోపు వివరాలు ఇవ్వాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. సచివాలయాల్లో సిబ్బంది విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. అలాగే జిల్లా అధికారులు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయి కి వెళ్ళినపుడు సచివాలయాలు, పాఠశాలలు తదితర సంస్థలను ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న కౌశలం,ఈ కేవైసి, బయో మెట్రిక్ అప్డేషన్, వాహన్ ఆధార్ సీడింగ్ తదితర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ మనోహర్, హౌసింగ్ పిడి చిరంజీవి, డిపివో భాస్కర్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ చంద్రమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నాయకుల ప్రమాణ స్వీకారం..









**మంత్రాలయం, నవంబర్ 13,(శ్రీచక్ర) :**మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ గ్రామ, బూత్ కమిటీలు ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి ,యువనేతలు ఎన్.రాకేష్ రెడ్డి , ఎన్.రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల అధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ టిడిపి నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవశ్యకతకు, పావిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటామని, పార్టీ శ్రేయస్సు కోసం క్రమశిక్షణతో, ప్రజాసేవా దృక్పథంతో కృషి చేస్తామని, అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సంకల్పించారు. పార్టీ అభివృద్ధికి, నాయకత్వ బలపాటుకు అంకితభావంతో పనిచేస్తామని ప్రకటించారు. మన వంతు కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించి, తెలుగుదేశం సిద్ధాంతాలను కాపాడతామని టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం టిడిపి బలోపేతం దిశగా పార్టీ కేడర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త పార్టీ లక్ష్యాలను ప్రజలకు చేరవేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో అభివృద్ధి లక్ష్యాలను సాధించాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను పార్టీ వేదికపైకి తీసుకురావడమే నిజమైన సేవ అన్నారు. యువత పార్టీ భవిష్యత్తు అని, టిడిపి పునరుద్ధానంలో ప్రతి యువకుడు భాగస్వామిగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రాకేష్ రెడ్డి, మండల అధ్యక్షులు క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్చార్జిలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మండే వేసవిలో ప్రయాణం కూల్..కూల్.. మెరుగైన ఏసీతో వచ్చే టాప్ కార్లు ఇవే..!







భారతదేశంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. ఈ ఎండల్లో ప్రయాణం అంటే పెద్ద ప్రహసనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సౌకర్యవంతమైన ప్రయాణానికి మండే వేసవిలో సమర్థవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు కలిగిన కార్లు ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ముఖ్యంగా పట్టణాల్లో కార్లల్లో ప్రయాణించాలంటే సమర్థవంతమైన క్యాబిన్ కూలింగ్ అవసరం. వేడిని సులభంగా అధిగమించడానికి అత్యంత ప్రభావవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను అందించే భారతదేశంలోని ఐదు కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అ ం ద ు బా ట ు లో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హ్యుందాయ్ క్రెటా డ్యుయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది. హ్యుందాయ్ క్రెటా డ్యుయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది.

2 / 5

హోరీండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హోరీండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హోరీండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హోరీండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.


3 / 5

మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్).

4 / 5

టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు. టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు.

# పాకిస్థాన్ కంటే మా దేశంలోని రెండు రాష్ట్రాల అధికం! మీకెందుకు రా మాతో యుద్ధం..?




పాకిస్తాన్ ఆర్థిక వృద్ధి నానాటికీ క్షీణించిపోతోంది. 1958 నుండి ఇప్పటి వరకు ఐఎంఎఫ్(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) ఏకంగా 24వ బెయిల్ అవుట్లు ఇచ్చింది. అయినా కూడా పాకిస్థాన్ సరైన ఆర్థిక వృద్ధిని సాధించలేకపోతుంది. వాళ్ల ఆర్థిక పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. ఇండియాతో యుద్ధానికి దిగుతాం అని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ నవ్వులపాలవుతోంది. నిజాలు మాట్లాడుకుంటే.. పాకిస్థాన్ ఏ కొసానా కూడా ఇండియాకు పోటీ కానేకాదు. ఇండియాతో ఎందుకు కనీసం ఇండియాలో భాగమై ఓ రెండు రాష్ట్రాలతో కూడా పాకిస్తాన్ పోటీ పడలేకపోతోంది. పాకిస్థాన్ జీడీపీ(గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) కంటే కూడా ఇండియాలోని మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ అధికం. ఐఎంఎఫ్ తాజా డేటా ప్రకారం.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ 2.6 శాతం వృద్ధి చెందింది, దాని జీడీపీ సుమారు 373.08 బిలియన్ డాలర్లుగా ఉంది. రాజకీయ అస్థిరత, అధిక ద్రవ్యోల్బణం, పేలవమైన చెల్లింపుల బ్యాలెన్స్ వంటి పునరావృత సమస్యలు పాకిస్తాన్ వృద్ధిని తగ్గిస్తూనే ఉన్నాయి. అదే క్రమంలో భారతదేశ జీడీపీ దూసుకుపోయింది. పాకిస్తాన్ వృద్ధి కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువ వృద్ధిని సాధించింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఇండియా ఒకటి. 2025 నాటికి భారతదేశ వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతం వద్ద ఉంది. ప్రస్తుత ధరల వద్ద దేశ జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లను అధిగమించింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. భారతదేశంలో కీలక రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ కూడా ఇప్పుడు పాకిస్తాన్ జీడీపీ కంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (%+ూణూ%) రూ. 42.67 లక్షల కోట్లు, తమిళనాడు %+ూణూ% రూ.31.55 లక్షల కోట్లు. మహారాష్ట్ర, తమిళనాడు రెండూ కూడా భారీ పారిశ్రామికీకరణతో దేశంలో కీలకమైన పారిశ్రామిక, ఆటోమోటివ్ కేంద్రాలుగా ఉన్నాయి. కాగా పాకిస్థాన్ ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ రక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తూనే ఉంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌ను 16.4 శాతం పెంచి 7.37 బిలియన్ డాలర్లు(సుమారుగా రూ. 60,655 కోట్లు) కేటాయించింది. ఇండియా 2026 ఆర్థిక ఏడాదికి గాను రక్షణ కోసం 81.72 బిలియన్ డాలర్లు (రూ. 6.72,556 కోట్లు) కేటాయించింది. ఇది గత సంవత్సరం కంటే 4.7 శాతం ఎక్కువ. ఇలా పాకిస్థాన్ జీడీపీ కంటే మన దేశంలో రెండు రాష్ట్రాల జీడీపీ అధికంగా ఉండటంతో మాతో మీకెందుకు యుద్ధం అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పాకిస్థాన్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# లివర్ సమస్యతో బాధపడుతున్నారా? అయితే పతంజలి అందించే ఈ దివ్య ఔషధాలు వాడండి చాలు!






అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా కొవ్వు కాలేయం వంటి సమస్యలు వస్తాయి. పతంజలి వంటి ఆయుర్వేద సంస్థలు కొవ్వు కాలేయం నివారణకు మరియు చికిత్సకు అనేక మందులను అందిస్తున్నాయి. లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య కాసిమ్ భస్మ వంటి మందులు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం ముఖ్యం. క్రమ పద్ధతిలో లేని జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక రకాల కాలేయ సమస్యలు సంభవిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. కొవ్వు కాలేయం అనేది చెడు ఆహారపు అలవాట్ల వల్ల కలిగే వ్యాధి. ఇది కాకుండా ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించడం వల్ల కూడా వస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య పెరిగితే లివర్ సిర్రోసిస్ వచ్చే ప్రమాదం ఉంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఆయుర్వేద మందులు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. పతంజలిలో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక మందులు కూడా ఉన్నాయి. ఈ రోజుల్లో కొవ్వు కాలేయ సమస్య చాలా వేగంగా పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ రావడానికి ప్రధాన కారణం మారిన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు మాత్రమే కాదు. వ్యాయామం చేయకపోవడం వల్ల కూడా కొవ్వు కాలేయం ఏర్పడుతుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి వ్యాయామం చాలా ముఖ్యం. మీకు ఇంకా ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే, దాని కోసం మీరు కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవచ్చు. వీటిలో ఆయుర్వేద మందుల వినియోగం కూడా ఉంది. అవసరాన్ని బట్టి ఆయుర్వేద మందులు తీసుకుంటే వాటికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి పతంజలి మార్కెట్లో అనేక మందులను తయారు చేసింది. ఈ మందులలో కొన్నింటిని ఉపయోగించడం ద్వారా, కాలేయ ఆరోగ్యం క్షీణించకుండా నిరోధించవచ్చు.

### కాలేయ వ్యాధికి పతంజలి మందులు ఏమిటి?

హరిద్వార్‌లోని పతంజలి పరిశోధనా సంస్థ నిర్వహించిన పరిశోధనలో పతంజలి లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య కాసిమ్ భస్మ, బెల్ మురబ్బా కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని వెల్లడైంది. ఇది కాకుండా, మీరు దివ్య గోధన్ అర్క దివ్య పునర్నవరిష్ట కూడా తీసుకోవచ్చు. దివ్య లివ్ అమృత్ టాబ్లెట్ (%ఱఅజఋ ాఐఆ ాూఏతీఱ ఋఎశ్రీవ%) కొవ్వు కాలేయంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వీటితో పాటు, గోరింటాకు రసం, బెర్రీలు కూడా కాలేయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

### వైద్యుని పర్యవేక్షణలో మందులు తీసుకోండి

లివర్ ఫ్యాటీ లివర్, తీవ్రమైన కాలేయ వ్యాధి విషయంలో కూడా లివ్ అమృత్ టాబ్లెట్, దివ్య సర్వకల్ప్ క్వాత్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఫ్యాటీ లివర్ రెండవ దశకు చేరుకుంటే, వైద్యుడి పర్యవేక్షణలో మందులు తీసుకోవడం మంచిది. మందుల మోతాదు, సమయాన్ని వైద్యులు నిర్ణయిస్తారు. ఇది వీలైనంత త్వరగా ఉపశమనం అందిస్తుంది. మీ వ్యాధిని బట్టి వైద్యుడు మందులను ఎంపిక చేసుకుంటాడు, వాటిని నిర్ణీత కాలం పాటు తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు. అనేక తీవ్రమైన కాలేయ వ్యాధులకు ఆయుర్వేద మందులతో చికిత్స కూడా సాధ్యమే.

# అమెరికాకు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం మొదట మంగోలియాకు ఎందుకు వెళ్తుంది?




ఉత్తర అమెరికా, కెనడాకు ఎయిర్ ఇండియా విమానాలు మంగోలియా గగనతలాన్ని ఉపయోగిస్తున్నాయి. ఎయిర్ ఇండియా ప్రతి నెలా ఉత్తర అమెరికా, కెనడాకు దాదాపు 71 విమానాలను నడుపుతుంది. అదే సమయంలో ఢిల్లీ నుండి ఎగురుతున్న ఉత్తర అమెరికా, కెనడా విమానాలు సాంకేతిక మద్దతు కోసం కోల్‌కతా విమానాశ్రయంలో ఆగుతున్నాయి. ఎయిర్ ఇండియా ఈ మార్పు ఎందుకు చేసిందో తెలుసుకుందాం.

**భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తత ఒక పెద్ద కారణంగా మారింది:**

గతంలో ఈ ఎయిర్ ఇండియా విమానాలు పాకిస్తాన్ గగనతలాన్ని ఉపయోగించి తమ గమ్యస్థానాలకు చేరుకునేవి. కానీ ఇండో-పాక్ ఉద్రిక్తత తర్వాత మొదట పాకిస్తాన్ భారత విమానాల కోసం తన గగనతలాన్ని మూసివేసింది. తరువాత ఏప్రిల్ 30న భారతదేశం పాక్ ఎయిర్‌లైన్స్ కోసం తన గగనతలాన్ని మూసివేసింది. మే 10న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, రెండు దేశాలు తమ వైమానిక ప్రాంతాన్ని ఒకదానికొకటి తెరవలేదు.

**ఖర్చు తగ్గించడానికి ఈ మార్గం:**

పాకిస్తాన్ వైమానిక ప్రాంతం మూసివేసిన తర్వాత తన విమానాల ఖర్చును తగ్గించుకోవడానికి ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికా, కెనడాకు తన విమానాల కోసం మంగోలియా మార్గాన్ని ఎంచుకుంది. ఉత్తర అమెరికాకు వెళ్లే కొన్ని విమానాలు ఇంధనం నింపడం కోసం కోల్‌కతాలో సాంకేతికంగా ఆగుతున్నాయి. దీని తరువాత ఈ విమానాలు 14 గంటలు గాల్లో నిరంతరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఉత్తర అమెరికా నగరాలను ఢిల్లీని కలిపే కొన్ని విమానాల కోసం మంగోలియన్ వైమానిక స్థలాన్ని ఉపయోగించడం, కోల్‌కతాలో సాంకేతిక స్టాప్ వంటివి ఎయిర్ ఇండియా ఎంచుకున్న ప్రత్యామ్నాయాలలో ఉన్నాయని ఆ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికా నగరాలకు 71 విమానాలను నడుపుతోంది, వాటిలో 54 విమానాలు రాజధాని ఢిల్లీ నుండి వెళ్తున్నాయి. మిగిలిన విమానాలు ఇతర నగరాల నుండి వెళ్తున్నాయి. ఈ విమానాలు ఉత్తర అమెరికాలోని చికాగో, న్యూయార్క్, వాషింగ్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, న్యూవార్క్, కెనడాలోని టొరంటో, వాంకోవర్‌లకు వెళ్తాయి.

**విమాన సిబ్బంది ఎనిమిది గంటలు మాత్రమే పని చేయగలరు:**

విమాన సిబ్బంది నిరంతరం ఎనిమిది గంటలు మాత్రమే పని చేయగలరని ఏవియేషన్ రెగ్యులేటర్ చెబుతోంది. అందుకే ఉత్తర అమెరికా, కెనడాకు విమానాలను రెండు సెట్ల సిబ్బంది తగ్గిస్తున్నారు. నిజానికి, ఎయిర్ ఇండియా విమానాలు 14 గంటలు నిరంతరం ఎగురుతూ ఉంటాయి. ఎందుకంటే అవి మధ్యలో ఆగితే, ఇంధనం, ల్యాండింగ్ ఛార్జీలను విడిగా చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల ఎయిర్ ఇండియా విమానాల ఖర్చు పెరుగుతుంది.

# పంట కాలవపై ఇంటి నిర్మాణం.



## ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం పనులు.

## పట్టించుకోని రెవెన్యూ అధికారులు.

## లబోదిబోమంటున్న ఆయకట్టు రైతాంగం.

**సంగం నవంబర్ 13.. శ్రీ చక్ర:** మండల కేంద్రమైన సంఘం చెక్పోస్ట్ సమీపంలోని ఎన్ హెచ్ రోడ్డు ఆనుకొని ప్రభుత్వ స్థలములో వంటకాలువను ఆక్రమించి నివాసం కట్టుకుంటున్న సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోలేదని విమర్శలు గొప్ప మంటున్నాయి. సంగం పంచాయతీకి సంబంధించిన ఎర్ర చెరువు ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ చెరువుకు సంబంధించి నీరు ఎక్కువ అయిన సమయంలో కలుజువాగును చెరువుకి తూర్పు భాగాన ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కాలవు ద్వారా సుమారు వందలాది ఎకరాలకు సంబంధించి వ్యవసాయం పంట పండిచ్చేకునేందుకు అవకాశం కలుగుతుందని రైతాంగం తెలుపుతున్నారు. ఈ భూమికి సంబంధించి గతంలో డి ఫారం ఇచ్చున్నారని సమాచారం తెలుస్తుంది. అయితే ఈ నిబంధన ప్రకారము భూమిని అమ్మకూడదు కొనుగోలు చేయకూడదని పట్టాలో నమోదు చేసి ఉన్నట్లు రెవిన్యూ అధికారులు తెలుపుతున్నారు. కానీ ఇక్కడ ప్రభుత్వ భూమిని వేలాత రూపాయలకు విక్రయాలు సాగిస్తూ తాను అనుకునింది సాధించాలని రెవెన్యూ అధికారులను కూడా లెక్కచేయకుండా ప్రభుత్వ భూమిలో నివాసం కట్టుకుంటున్నాడని సమాచారం తెలుస్తుంది. ఈ భూమికి సంబంధించి మూడు సర్వే నంబర్లు ఉన్నాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 439. 439 / 1.438/18. సర్వే నంబర్లకు సంబంధించి ప్రభుత్వ భూమి గతంలో టీ ఫామ్ పట్టా మంజూరు చేసినట్లు కూడా సమాచారం తెలుస్తుంది. ఈ భూమికి సంబంధించి అమ్మ కూడదు కొనుగోలు చేయకూడదు రెవెన్యూ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులు అవుతారని ఇచ్చిన డిఫారం పట్టాలో నమోదు చేసి ఉన్నది. ఎవరైనా రైతాంగం వెళ్లి రెవెన్యూ కార్యాలయంలో ఉన్న వీఆర్వోల వద్దకు పోయి అక్రమ కట్టడాలపై వివరిస్తే విఆర్వోలతో పాటు రెవెన్యూ అధికారులు కూడా ఎవరు స్పందించడం లేదని ఈ సందర్భంగా స్థానికులు తెలుపుతున్నారు. సంఘం పట్టణానికి సంబంధించిన విఆర్వోలు ప్రస్తుతం అందుబాటులో లేరు అంటూ స్థానికులు తెలుపుతున్నారు. జాతీయ రహదారికి సంబంధించి గతంలో రోడ్డు వెడల్పు చేసే సమయమున మధ్య నుండి 100 అడుగుల స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించాల్సి ఉండగా ఆ సమయంలో పనులు జరగకపోయేసరికి ఆ పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం సంఘంలో ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఆ స్థలములో పారుదల కాలువను పూడ్చి ఇంటి నిర్మాణం చేపట్టడుతున్న సంబంధిత ఏ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం తో పలు విమర్శలు గుప్పుమంటున్నాయి. రైతుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. పారుదల కాలవ కలుజు వాగును సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు పర్యవేక్షించి ఈ అక్రమ కట్టడాలను నిలిపివేయాలని స్థానికులు ఆయకట్టు రైతాంగం కోరుతున్నారు. ప్రభుత్వ స్థలంలో నూతనంగా ఇళ్ల నిర్మాణం జరిగే సమయంలోనే మొదటి దశలోనే ఆపితే తప్ప నిర్మాణం పూర్తయితే ఏ శాఖ అధికారులు కూడా ఏమీ చేయలేరన్న విమర్శలు గుంపుమంటున్నాయి. రోడ్డు రవాణా శాఖకు సంబంధించి ఈ విషయంపై పిడి ప్రాజెక్ట్ అధికారికి సంఘము నుండి కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేసినట్లు కూడా సమాచారం తెస్తుంది. ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికారులు కూడా రోడ్డుపై పోతూ పక్కనే నిర్మాణం జరుగుతున్న పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు మండల అధికారులు ఈ రహదారిపై కోత వెయిట్ అంత దూరంలో ఉన్న సంఘం రెవెన్యూ కార్యాలయం కి పోతున్న పట్టించుకోకపోవడం ఎంతవరకు న్యాయమంటూ స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. రోడ్డు పర్యవేక్షణ అధికారులు నిత్యం ఇదే దారిలో నివాసం కట్టే పనులు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు. ఇరిగేషన్ శాఖ అధికారులు. రోడ్డు రవాణా శాఖ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను నిలిపివేయాల్సినదిగా స్థానిక ప్రజలు ఆయకట్టు రైతాంగం కోరుతున్నారు

# తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణస్వీకారం.



**సంగం నవంబర్ 13. శ్రీ చక్ర:** నూతనంగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ స్థాయి, యూనిట్స్ స్థాయి, గ్రామస్థాయి, బూత్ స్థాయి కార్యవర్గ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నేడు వేడుకగా నిర్వహించారు. ముందుగా స్థానిక నేతలు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పుష్పమాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో... కార్యకర్తల ఆమోదంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఖరారు చేసిన పార్టీ బాధ్యులందరూ..తెలుగుదేశం పార్టీ ఆశయాలకు.. పవిత్ర లక్ష్యాలకు.. కట్టుబడి ఉంటూ క్రమశిక్షణతో ప్రజాసేవ భావంతో.. నిస్వార్థంగా.. పార్టీ ఉజ్వల భవిత కోసం.. తమ కర్తవ్యాన్ని విధులను బాధ్యతగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. తమను గుర్తించి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారికి, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి, తమ అభిమాన నాయకుడు మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారికి.. ఈ సందర్భంగా ఎంపికైన నేతలంతా తమ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల పార్టీ కన్వీనర్ బాణ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో నేతలు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసుల యాదవ్. తెలుగుదేశం పార్టీ నాయకులు టాటా రవీంద్రారెడ్డి. తలుపురుపాడు సాగినీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు. జెండా దిబ్బ తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల నారాయణ. తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు మెట్టుకూరు విజయ్ కృష్ణారెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల నరేష్ నాయుడు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాదం నూనె కొనే ముందు ఇవి తెలుసుకోండి.. లేకుంటే రిస్కులో పడుతారు..!



ఈ నూనెలో కొన్ని పదార్థాలు ఉంటాయి. అవి కొందరి చర్మానికి పడవు. ఈ నూనె రాసినప్పుడు చర్మం దురద పెట్టడం, ఎర్రగా అవ్వడం, వేడిగా అనిపించడం వంటి ఇబ్బందులు రావచ్చు. సున్నితమైన చర్మం లేదా అలర్జీలు ఉన్నవారికి ఇది అంత మంచిది కాదు. కాబట్టి బాదం నూనె వాడేటప్పుడు మీ చర్మం రకం ఏంటో తెలుసుకోని వాడడం చాలా ముఖ్యం. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి బాదం నూనె సరిగ్గా సెట్ అవ్వదు. ఈ నూనె వాడిన తర్వాత మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ముఖం మీద నూనె ఉండటం వల్ల మురికి పేరుకుపోయి ఇలాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఆయిలీ చర్మం ఉన్నవారు ఈ నూనె వాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి బాదం నూనెలోని పదార్థాలు పడవు, దీనివల్ల అలర్జీ వస్తుంది. అలర్జీ వస్తే ముఖం ఎర్రగా మారడం, దురదతో పాటు వాపు రావడం సాధారణంగా జరుగుతుంది. అలాంటప్పుడు వెంటనే నూనె వాడటం ఆపేయాలి. మొదట కొంచెం నూనెను చిన్న చోట రాసి పరీక్షించి చూడటం మంచిది. బాదం నూనె వాడితే కొందరి ముఖంపై ఉండే సహజమైన మెరుపు తగ్గిపోయినట్లు అనిపిస్తుంది. ముఖం కొంచెం జిడ్డుగా, బరువుగా అనిపించవచ్చు. ఇది ముఖం అందాన్ని తగ్గించి.. చర్మం చిరాకుగా కనిపించేలా చేస్తుంది. అందుకే ఈ నూనెను ముఖంపై ఎక్కువగా రాయకూడదు. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ నూనె రాసుకొని బయటికి వెళ్తే చర్మం మీద మచ్చలు, రంగు మారడం వంటివి జరగవచ్చు. దీనివల్ల చర్మం వేరేలా కనిపిస్తుంది. ఈ సమస్య రాకుండా ఎండలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

### గుర్తుంచుకోవాల్సిన విషయాలు

మీ చర్మం రకం తెలుసుకోండి.. మీకు బాదం నూనె సరిపోతుందా లేదా అని ముందుగా తెలుసుకోవాలి. సున్నితమైన లేదా ఆయిలీ చర్మం ఉన్నవారు డాక్టర్‌ను అడిగి సలహా తీసుకోవడం మంచిది.

తక్కువగా వాడండి.. నూనెను కొద్దిగానే రాయాలి. ఎక్కువగా రాస్తే చెడు ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది.

అలర్జీ పరీక్ష.. కొత్తగా ఈ నూనె వాడే ముందు చేతిపై కొంచెం రాసి చూడండి. దురద లేదా ఎర్రదనం లేకపోతేనే వాడండి.

మంచి నూనెను ఎంచుకోండి.. మార్కెట్లో చాలా రకాల బాదం నూనెలు ఉంటాయి. వాటిలో మంచి నాణ్యత ఉన్న నూనెనే వాడాలి.

ఎండలో జాగ్రత్త.. నూనె రాసిన తర్వాత ఎండలో ఎక్కువగా తిరగకూడదు.

బాదం నూనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది. కానీ అందరికీ ఇది సరిగ్గా పనిచేయకపోవచ్చు. మీ చర్మం రకానికి తగిన జాగ్రత్తలు తీసుకుని వాడితేనే బాదం నూనె మంచి ఫలితాలు ఇస్తుంది. ఎండ నుంచి రక్షణ తీసుకుంటూ తక్కువగా వాడితే మీ చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది.

## ఇవి తింటే ఎముకలకు తిరుగుండదు.. మస్తు బలంగా ఉంటాయి..!



మన ఎముకలు బలంగా ఉండాలంటే మనం తినే ఆహారంలో సరైన పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి వంటివి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోషకాలు లేకపోతే ఎముకలు బలహీనంగా మారి నొప్పిగా ఉంటాయి. ఒక్కోసారి విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రతిరోజు ఈ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గుడ్లలో విటమిన్ డి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరం కాల్షియంను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలకు కావలసిన కాల్షియం కూడా అందుతుంది. అందుకే ప్రతిరోజు గుడ్లు తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బాదం, చియా గింజలు, నువ్వులు వంటి నట్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. వీటిని తరచుగా తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఇవి మన శరీరానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. పప్పులలో కాల్షియం, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. మనం పప్పులు తింటే ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకలకు సంబంధించిన చాలా సమస్యలు ఈ ఆహారం వల్ల తగ్గిపోతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి కావలసిన విటమిన్ డి ని కూడా అందిస్తాయి. దీనివల్ల ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి వయసులోనూ ఈ ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో విటమిన్ డి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో వాపులు తగ్గి ఎముకలు బలంగా తయారవుతాయి. ఆకుకూరలు తింటే మన ఎముకలకు కావలసిన విటమిన్లు, కాల్షియం అందుతాయి. వీటిని ఎక్కువగా తింటే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉండటం, నొప్పి వంటి సమస్యలు తగ్గి మనం ఆరోగ్యంగా ఉంటాము. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి.. శరీరంలో హాని చేసే పదార్థాలను తగ్గించడానికి సహాయపడతాయి. బ్రోకలీ తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. కొన్నిసార్లు మార్కెట్లో కాల్షియం, విటమిన్ డి కలిపిన ఆహారాలు కూడా దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఎముకలకు కావలసిన పోషకాలు అందుతాయి. ఈ ఆహారాలు ఎముకల సమస్యలు రాకుండా కాపాడతాయి. ఎముకల ఆరోగ్యం కోసం మనం తినే ఆహారం చాలా ముఖ్యం. ప్రతిరోజు సరైన పోషకాలు తీసుకోకపోతే ఎముకలు బలహీనమవుతాయి. కాబట్టి కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

## షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉండాలంటే పచ్చడి తినాల్సిందే..!



పచ్చళ్లలో మంచి సూక్ష్మజీవులు ఉంటాయి.. వాటిని ప్రోబయోటిక్స్ అంటారు. ఇవి మన కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరగడం వల్ల మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీని వల్ల నీరసం తగ్గి.. మనకు ఎక్కువ శక్తి వస్తుంది. అయితే కడుపులో మంట లేదా పుండు ఉన్నవారు మాత్రం పచ్చళ్లను ఎక్కువగా తినకూడదు. అలా తింటే వారి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పచ్చళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బాగా సహాయపడతాయి. బరువు పెరిగే సమస్యతో బాధపడేవారు పచ్చళ్లు తింటే బరువు అదుపులో ఉంటుంది. కానీ ఎప్పుడూ కొద్దిగానే తినాలి. ఎక్కువ తింటే మాత్రం సమస్యలు రావచ్చు. కాబట్టి పచ్చళ్లను తగినంత పరిమాణంలో తీసుకోవడం మంచిది. కండరాల నొప్పులు తగ్గించడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడానికి ఇవి బాగా పనిచేస్తాయి. ఇది ఆటలు ఆడేవారికి లేదా వ్యాయామం చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కండరాల నొప్పి తగ్గితే శరీరం బాగా పనిచేస్తుంది.. అలాగే శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు రక్తాన్ని ఎక్కువగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల దయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర సరైన స్థాయిలో ఉంటే మన ఆరోగ్యం బాగుంటుంది.. మనం తేలికగా ఉంటాము. పచ్చళ్లలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలో హాని చేసే కణాలను (ఫ్రీ రాడికల్స్) ఎదుర్కొంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ వల్ల చాలా రకాల రోగాలు వస్తాయి. పచ్చళ్లను తరచుగా తినడం వల్ల క్యాన్సర్ లాంటి పెద్ద రోగాలు రాకుండా సహాయపడుతుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి పచ్చళ్లు చాలా అవసరం. పచ్చళ్లు తినడం వల్ల మన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అంటే మన శరీరాన్ని రోగాల నుంచి కాపాడే శక్తి బలపడుతుంది. పచ్చళు తీసుకోవడం వల్ల వైరస్, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి పచ్చళ్లు తినడం మన ఆరోగ్యానికి మంచిది. మన గుండెను బలంగా ఉంచడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. పచ్చళ్లలో ఉండే ప్రోబయోటిక్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండె ఆరోగ్యం బాగుంటే మనం సంతోషంగా ఉండగలుగుతాము. పచ్చళ్లలోని పోషకాల వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి.. మన శరీరం బలంగా మారుతుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. శరీరంలో కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. కొవ్వు తగ్గడం వల్ల బరువు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా పచ్చళ్లను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

## ఝాన్సీరాణి వారసత్వం అంటే ఇదేగా.. గర్భంతో ఉండి రెండేళ్ల కొడుకుతో కార్గిల్ యుద్ధంలో



ఇప్పుడు ఎక్కడ చూసినా ఆపరేషన్ సిందూర్ వార్తలే.. ఏ నోట విన్నా సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్‌ల గురించే .. అయితే అవసరం అయితే ఆడది యుద్ధం బెబ్బులిలా పోరాడుతుందని కార్గిల్ యుద్ధంలో కూడా ఓ మహిళా ఆర్మీ ఆఫీసర్ నిరూపించారు. ఇప్పుడు 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ధైర్య సాహసాలతో పోరాడిన మహిళా ఆర్మీ ఆఫీసర్ గురించిన ఒక కథ వైరల్ అవుతోంది. ఆ సమయంలో ఆ ఫీసర్ గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినా దేని గురించి చింతించకుండా.. దేశ రక్షణ కోసం సైన్యంతో ధైర్యంగా పోరాడింది. ఆమె స్ఫూర్తిదాయకమైన కథ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ఆ మహిళా ఆఫీసర్ గురించి తెలుసుకుందాం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత సైన్యం బలం, పరాక్రమం గురించి చర్చ జరుగుతూనే ఉంది. అయితే, ఈ ఆపరేషన్ తర్వాత కల్నల్ సోఫియా ఖురేషి , వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది భారతీయులు మహిళలు ఇచ్చే ప్రాధాన్యతను చెప్పకనే చెప్పింది అంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షించడమే కాదు ప్రతి ఒక్కరూ వారిని ప్రేరణగా తీసుకొని, మహిళలు ఇలాగే ఉండాలని చెబుతున్నారు కూడా. ఇదిలా ఉండగా 999లో కార్గిల్ యుద్ధంలో పోరాడిన ఒక ధైర్యవంతురాలైన మహిళా సైనికాధికారి కథ వైరల్ మళ్ళీ తెరపైకి వచ్చింది. మహిళా ఆర్మీ ఆఫీసర్ యాషికా హత్వాల్ త్యాగి. యుద్ధ సమయంలో యాషికా గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినప్పటికీ కార్గిల్ యుద్ధంలో శత్రు సైన్యంతో ధైర్యంగా పోరాడారు. తను ఒక తల్లిని, గర్భవతిని అనేది పట్టించుకోలేదు . దేశ రక్షణ తన ప్రాధాన్యత అనుకున్నారు.

### గర్భవతిగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ఆఫీసర్

**సూర్యునిపై శని వక్రదృష్టి ఈ5రాశుల వారికి 30రోజులు కష్టాలే కష్టాలు**

1999 లో జరిగిన కార్గిల్ యుద్ధం గురించి .. ఈ యుద్ధంలో ధైర్యంగా పోరాడి దేశానికి విజయం తెచ్చిన సైనికుల గురించి తలచుకుని నేటికీ గర్వ పడతారు. అయితే ఈ యుద్ధంలో పోరాడిన ఆర్మీ ఆఫీసర్స్ లో యాషికా హత్వాల్ త్యాగి అనే మహిళా సైనికాధికారి ఒకరు. ఇటీవల రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో.. యాషికా హత్వాల్ త్యాగి గర్భవతిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధంలో చేసిన కార్గిల్ యుద్ధం గురించి మాట్లాడారు. పాడ్‌కాస్ట్‌లో, యాషికా త్యాగి కార్గిల్ లో యుద్ధం చేయడనికి వెళ్తున్న సమయంలో తాను రెండు నెలల గర్భవతిని అని.. అప్పటికే రెండేళ్ళ చిన్నారి కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వీడియో బి7773 అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయబడింది.

**వీడియోను ఇక్కడ చూడండి:**

కార్గిల్ యుద్ధ సమయంలో యాశికా లేహ్ నుంచి సియాచిన్ హిమానీనదం వరకు లాజిస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించారు. 1999 మే నెలలో యుద్ధం ప్రారంభమవుతుందని తమకు అసలు తెలియదు. అయితే ఆ సమయంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి కారణంగా.. రెండేళ్ళ తన కొడుకును తన తోనే ఉంచుకోవలసి వచ్చింది. పిల్లవాడిని కమాండ్‌లో ఉంచడానికి అనుమతి కోసం కమాండింగ్ అధికారిని అడిగాను.. అధికారి అంగీకరించారు. అలా ఓవైపు చిన్నారి బాలుడి పెట్టుకుని మరీ యుద్ధంలో శత్రువులపై పోరాడినట్లు చెప్పిన యశికా గురించి తెల్సిన తర్వాత చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ఆర్మీ నుంచి రిటైర్ అయిన యాషికా త్యాగి మోటివేషనల్ స్పీకర్ , నాయకత్వ శిక్షకురాలిగా పనిచేస్తున్నారు.

## చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి బెస్ట్ రిజల్ట్ మీ సొంతం..



వేసవిలో, ఎండ, దుమ్ము, కాలుష్యం కారణంగా చర్మంపై టాన్ పెరిగిపోతుంది. ముఖం మీద మొటిమలు, నల్లటి మచ్చలు రావడం మొదలవుతుంది. ఇది చర్మం కాంతిని తగ్గిస్తుంది. కనుక ఈ సమస్యలన్నింటినీ వదిలించుకోవడానికి ఇంట్లోనే చాక్లెట్‌తో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. కనుక ఈ రోజు ఫేస్ మాస్క్ ను ఎలా తయారు చేయాలి? దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి.. బెస్ట్ రిజల్ట్ మీ సొంతం.. మీరు ఎవరికైనా చాక్లెట్ బహుమతిగా ఇచ్చి ఉంటారు లేదా కొన్నిసార్లు మూడ్ ని మార్చుకోవడానికి చాక్లెట్ ని తింటూ ఉంటారు. పిల్లలు అయినా, పెద్దలు అయినా, అందరికీ చాక్లెట్ అంటే ఇష్టం. అందుకే చాక్లెట్ ని తినే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అయితే చాక్లెట్ చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని మీకు తెలుసా? చాక్లెట్ తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ ని ముఖం మీద అప్లై చేయడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. ఈ ఫేస్ మాస్క్‌లు ముఖంపై పేరుకున్న మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రంగా చేస్తుంది. కనుక ఇక నుంచి చాక్లెట్ తినడంతో పాటు, చాక్లెట్ ఫేస్ మాస్క్ ని అప్లై చేసుకునే ప్రయత్నం చేయండి. అయితే చాక్లెట్ చర్మానికి ఎలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేయడం సురక్షితమేనా వంటి అనేక ప్రశ్నలు మనస్సులో మెదులుతూ ఉంటాయి. కనుక ఈ రోజు చర్మ సంరక్షణలో చాక్లెట్‌ను ఎలా భాగంగా చేసుకోవచ్చో తెలుసుకుందాం. తద్వారా మీ చర్మం మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

### చాక్లెట్ చర్మానికి ఎందుకు మేలు చేస్తుంది?

డార్క్ చాక్లెట్‌లో కాటెచిన్‌లు, పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాల్స్ ఉంటాయి. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడతాయి. ఇది మీకు ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని ఇస్తుంది.

### ఆ దేశంలో నరకానికి ద్వారం.. అక్కడికి వెళ్తే ప్రాణంతో తిరిగి రారట

**చాక్లెట్ డార్క్ చాక్లెట్ ఫేస్ మాస్క్ తో ఈ 5 ఫేస్ మాస్క్ లను తయారు చేసుకోండి.**

చాక్లెట్ ,షుగర్ పేస్ మాస్క్ తయారు చేయడానికి 2 డార్క్ చాక్లెట్లు, 4-5 చెంచాల పాలు, 3 చెంచాల బ్రౌన్ షుగర్ మరియు 1 చెంచా ఉప్పు అవసరం. ముందుగా చాక్లెట్ కరిగించి దానిలో ఉప్పు , చక్కెర కలపండి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఉంచి.. ఆపై చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా , కాంతి వంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , అరటిపండు ఫేస్ మాస్క్

చాక్లెట్ .. అరటిపండు ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ తేనె, అర కప్పు గుజ్జు చేసిన అరటిపండు, 1 టీస్పూన్ పెరుగు అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి పేస్ట్ లా చేసి ముఖం , మెడపై అప్లై చేసి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్, ఓట్ మీల్ తో మచ్చలేని చర్మాన్ని పొందండి

ఈ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి అర కప్పు కోకో పౌడర్, 3 చెంచాల ఓట్ మీల్, 1 చెంచా క్రీమ్, తేనె కలపండి. తర్వాత ముఖం, మెడపై 20 నిమిషాలు అప్లై చేసి గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీరు ఈ ఫేస్ మాస్క్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.


### చాక్లెట్, శనగపిండి మాస్క్ మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

ఈ మాస్క్ తయారు చేయడానికి మీకు 2 చెంచాల శనగపిండి, 1 చెంచా పెరుగు, అర కప్పు కోకో పౌడర్, సగం నిమ్మకాయ అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి ఈ ఫేస్ మాస్క్‌ను ముఖంపై 30 నిమిషాలు అప్లై చేసి, ఆరిన తర్వాత ముఖం కడుక్కోవాలి. మీరు దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది ముఖం మీద నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , పసుపు ఫేస్ మాస్క్ తో మెరిసే చర్మాన్ని పొందండి

ఈ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ పసుపు పొడి , 2 టీస్పూన్ల పాలు కలిపి ముఖం మీద 20 నిమిషాలు అప్లై చేయండి. ఇది మీకు మచ్చలేని, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది.

## తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా? మీ గుండెకు వేయి ఏనుగుల బలం..



ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని.. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి సమృద్ధిగా శరీరానికి అందుతాయి. ఇక తేనె గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బరువు తగ్గడం నుంచి డిప్రెషన్ ఆపడం వరకు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి ప్రసాదించిన సహజ తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి చక్కని ఉపశమనం లభిస్తుంది.

### దంచి కొడుతున్న వానలు.. ఈదురు గాలులతో వడగండ్లు! ఆరెంజ్ అలర్ట్ జారీ

అలాగే కంటి సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మంచి ఎంపిక. మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. అయితే తేనెలో నానబెట్టిన జీడిపప్పు మితంగా తింటేనే అది అమృతంలా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. రుచిగా ఉందికదాని అపరిమితంగా తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. కాబట్టి రోజుకు ఒక స్పూన్ చొప్పున తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.


## ఈ జ్యూస్ తో కడుపు నిండుగా.. బరువు తగ్గడం గ్యారెంటీ..!

నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే శరీరం తేలికగా చురుకుగా ఉంటుంది. అంతేకాకుండా శరీరానికి నీరు కూ కీరదోస ఆకులు, పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే వేసవి వేడిని తగ్గించడంతో పాటు శరీరం నిండుగా నీటితో ఉంటుంది. ఈ డ్రింక్స్ చల్లగా ఉండి మనకు శక్తినిస్తాయి. బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి, శరీరం వేడిని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీనివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటాము. కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెటాచిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వేసవిలో ఉదయం, సాయంత్రం గ్రీన్ టీ తాగడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది మన శరీరానికి శక్తిని కూడా ఇస్తుంది చియా గింజల్లో ఎక్కువ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే జీవక్రియ వేగంగా జరుగుతుంది. కొవ్వు కరిగి శరీరం తేలికగా అవుతుంది. అంతేకాకుండా పేగులు కూడా సరిగ్గా పని చేస్తాయి. పుచ్చకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, నీరు ఎక్కువగా ఉంటుంది. దీని జ్యూస్ తాగితే మన శరీరం నిండుగా నీటితో ఉంటుంది. కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల మనం తక్కువ ఆహారం తింటాము. బరువు తగ్గడం సులభం అవుతుంది. అలోవెరా జ్యూస్ మన శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి కూడా చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కేలరీలు



తక్కువగా ఉంటాయి, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని నిండుగా నీటితో ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తాగితే శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది. వేసవి కాలంలో ఈ సహజ డ్రింక్ లు తాగడం అలవాటు చేసుకుంటే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కూడా ఈ డ్రింక్ లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

# ముఖేష్ అంబానీ, ఆదానీల అదృష్టాన్ని మార్చిన కాల్పుల విరమణ



మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ.. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ఇప్పుడు ఇద్దరు బిలియనీర్ల నికర విలువ ఎంత ఉందో తెలుసుకుందాం.

**ముఖేష్ అంబానీ సంపద ఎంత పెరిగింది?**

గత ఐదు పని దినాలలో ఆయన నికర విలువలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న %వి%99 బిలియన్లు కాగా, మే 16న అది %వి%105 బిలియన్లకు పెరిగింది. అంటే 5 పని దినాలలో ముఖేష్ అంబానీ నికర విలువ 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. ముఖేష్ అంబానీ 100 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన ఎలైట్ గ్రూపులో చేరారు. కాల్పుల విరమణ తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత అతని నికర విలువలో పెరుగుదల ఉంది.

**అదానీ నికర విలువ కూడా పెరిగింది:**

మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ మే 9న %వి%74.4 బిలియన్లు కాగా, మే 16న అది 83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది. అతను ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలో కూడా చేరాడు. అతను ఇదే వేగంతో కదులుతూ ఉంటే, అతను 100 బిలియన్లకు దగ్గరగా చేరుకోవచ్చు.

# పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతీయులు పసిడి ప్రియులు. బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఎక్కువగా ఇష్టపడతారు. బంగారం నగలు అలంకారానికి, స్టేటస్ సిబంల్ గా మాత్రమే కాదు కరోనా తర్వాత పసిడి, వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ రోజు (మే 17వ తేదీ) శనివారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. సిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 95 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 87 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో శనివారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ నగరంలో పసిడి ధర శుక్రవారం 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,130 ఉంది. ఈ రోజు 10 రూపాయలు పెరిగి 95140 లకు చేరుకుంది. మరోవైపు శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,200 లు ఉండగా.. 10 రూపాయల మేర పెరిగి 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన పొద్దుటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ సహా ప్రధాన నగరాల్లో కొనసాగుతున్నాయి.




**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..**


దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధర నిన్నటి కంటే స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87360గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95290కు చేరుకుంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కత్తా, బెంగళూరు, కేరళ వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,210లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,140లకు చేరుకుంది.

**కృష్ణుడు ప్రతిష్టించిన లింగం.. షుగర్ వ్యాధిని నయం చేసే ఆలయం..**

**నేటి వెండి ధరలు**

బంగారం తర్వాత అధికంగా కొనుగోలు చేసే లోహం వెండి .. దీని ధరలు గత కొంత కాలంగా మెల్లగా దిగుతూ వస్తున్నాయి. ఈ రోజు కూడా కేజీకి రూ. 100 లు తగ్గి వెండి ధర రూ. 1,07,900లకు చేరుకుంది. పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

# ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఏర్పాటు చేయాలి? చాలా మందికి తెలియని విషయాలు ఇవే!



వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో.. మార్కెట్‌కి వెళ్లి ఏసీ కొనడం పెద్ద విషయం కాదు. కానీ మీ ఎయిర్ కండిషనర్ అవుట్‌డోర్ యూనిట్ ఎక్కడ ఇన్‌స్టాల్ చేయబడిందనే దానిపై పనితీరు ఆధారపడి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. గదిని చల్లబరచడం కంప్రెసర్ చేతుల్లో ఉంటుంది. అందుకే మీరు కొత్త ఏసీని ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా లేదా ఇంటిని మార్చిన తర్వాత దాన్ని తిరిగి ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా కంప్రెసర్‌ను ఉంచే స్థలం సరిగ్గా ఉండాలని గుర్తుంచుకోండి. ఏసీ కంప్రెసర్‌ను సరైన స్థానంలో ఉంచనట్లయితే అది చాలా నష్టాలను కలిగిస్తుంది. ఏసీ కంప్రెసర్‌ను తప్పుడు స్థానంలో ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే మొదటి ప్రతికూలత ఏమిటంటే కూలింగ్ సామర్థ్యం తగ్గవచ్చు. దీని అర్థం ఏసీ గదిని చల్లబరచడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. వినియోగం పెరగడం వల్ల విద్యుత్ బిల్లు కూడా పెరగవచ్చు. ఇది మాత్రమే కాదు, ఏసీని తప్పు స్థానంలో ఉంచినట్లయితే ఉష్ణోగ్రత 50 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే కంప్రెసర్ వేడెక్కే సమస్య ఉండవచ్చు.


**ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఉంచాలి?**

వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో ఏసీ కంప్రెసర్‌ను అమర్చకూడదు. మీరు మీ ఇంట్లో స్ప్లిట్ ఏసీని ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇండోర్ యూనిట్ బయటి భాగం ఏ వైపు నుండి బయటకు వస్తుందో గమనించండి. ప్రత్యక్ష సూర్యకాంతి ఉన్న ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఏర్పాటు చేయకూడదు. మీ ఒక ప్రదేశంలో అమర్చబడినప్పటికీ సూర్యకాంతి నేరుగా ఏసీ కంప్రెసర్‌పై పడకుండా నీడను ఏర్పాటు చేసుకోండి.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం.. సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న 1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, %చీ=×%లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది లేదా 1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.





# నమ్మలేని ఫీచర్స్‌తో రెండు బైక్స్ రిలీజ్ చేసిన టీవీఎస్.. వారే అసలు టార్గెట్..!




భారతదేశంలో ప్రజలు ఇటీవల కాలంలో మోటర్ బైక్స్ అధికంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజారవాణా సౌకర్యాల కారణంగా ప్రతి ఇంటికి ఓ బైక్ గానీ, స్కూటర్ గానీ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్స్ కొనుగోలు ఆసక్తి చూపుతారు. ఈ తరహా బైక్స్‌ను టీవీఎస్ కంపెనీ లాంచ్ చేస్తూ ఉంటుంది.తాజాగా టీవీఎస్ ఎంట్రీ లెవల్ కమ్యూటర్ బైక్‌అయిన టీవీఎస్ స్పోర్ట్ బైక్ అప్‌డేట్ వెర్షన్ అయిన ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను లాంచ్ చేసింది. టీవీఎస్ కంపెనీ ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ బైక్ అయిన స్పోర్ట్ కు కొత్త అప్డేట్ ఇచ్చి 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ ధర రూ.59,881 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ బైక్ డిజైన్ గురించి చెప్పాలంటే మోడల్ పెద్దగా మారలేదు. అయితే ఈఎస్ ప్లస్ అపేడేట్ వెర్షన్ స్పోర్టియర్ గ్రాఫిక్స్‌తో పాటు కొత్త రంగు ఎంపికలతో ఆకట్టుకుంటుంది. గ్రే రెడ్, బ్లాక్ నియాన్ రంగులతో లాంచ్ చేసింది. "స్పోర్ట్" బ్రాండింగ్ వెనుక వైపు ప్యానెల్‌లో బోల్డ్ ఫాంట్లో స్పష్టంగా ఆకట్టుకుంటుంది. టీవీఎస్ స్పోర్ట్ ఇంజిన్‌ను 110 సీసీతోనే లాంచ్ చేసింది. అంటే 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్‌కు శక్తినివ్వడానికి సుపరిచితమైన 109.7 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో లాంచ్ చేశారు. అందువల్ల ఈ బైక్ 8 హెచ్‌పీ పవర్ అవుట్ పుట్‌తో పాటు 8.7 ఎన్ఎం పీక్ టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఓబీడీ-2బీ కంప్లైంట్, తాజా ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ఫోర్ స్పీడ్ గేర్‌బాక్స్‌తో అనుసంధానం చేసి వస్తుంది. ఈ బైక్‌పై గంటకు 90 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. టీవీఎస్ స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్ సస్పెన్షన్ విధులను నిర్వహించేందుకు ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్లను అందిస్తుంది. ఈ బైక్ ట్యూబ్స్ టైర్లతో కూడిన 5-స్పోక్ అల్లాయ్ వీల్‌పై నడుస్తుంది. బ్రేకింగ్ విధుల కోసం ముందు, వెనుక డ్రమ్ బ్రేక్‌లను ఇచ్చారు. స్పోర్ట్ శ్రేణిలో ఇప్పుడు మూడు వేరియంట్లు ఉన్నాయి: సెల్ఫ్ స్టార్ట్ ఈఎస్, సెల్ఫ్ స్టార్ట్ ఎస్ ప్లస్, సెల్ఫ్ స్టార్ట్ ఈఎల్ఎస్. ఈ బైక్స్ ధరలు రూ. 59,881 నుంచి రూ. 71,785 వరకు ఉన్నాయి.

# శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తి బలోపేతం.. డిఫెన్స్ బడ్జెట్ రూ.50 వేల కోట్లు!



ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి.. ఒక చెంపమీద కొడితే రెండు చెంపలు వాయించే కాలమిది. అందుకే మన చుట్టూ శత్రువులు పెరుగుతున్న నేపథ్యంలో దేనికైనా రెడీ అనేలా రక్షణ రంగాన్ని మరింత స్ట్రాంగ్ చేస్తోంది కేంద్రం. ఎలాంటి ఉపద్రవం ఎదురైనా.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తిని బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా డిఫెన్స్ బడ్జెట్?ను మరో రూ.50 వేల కోట్లను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయి. ఈ 7 లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. 2025. 2026 సంవత్సరానికి కేంద్రం రక్షణ శాఖకు రికార్డు స్థాయిలో 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, గత 10 సంవత్సరాలలో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది

# ఈ 7 సీటర్స్ కారు ప్రియులకు గుడ్‌న్యూస్.. లక్ష రపాయల వరకు తగ్గింపు..!



రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో.. భారతదేశంలోని 7-సీట్ల కార్ల విభాగంలో మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ప్రీమియం కార్లు అప్‌గ్రేడ్ చేయబడిన మారుతి 6, కియా కారెన్స్ క్లావిస్. అతి తక్కువ ధర ఆధారంగా ఈ రెండు కార్లకు సవాలు విసరిన 7 సీట్ల కారు ఇప్పుడు లక్ష రూపాయలు తగ్గింది. దేశంలోనే అత్యంత చౌకైన 7 సీట్ల కారు రెనాల్ట్ ట్రైబర్. దీనిపై మే నెలలో రూ. లక్ష వరకు తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు, రెనాల్ట్ కిగర్, రెనాల్ట్ క్విడ్‌పై కూడా భారీ డిస్కౌంట్లు అందించబడుతున్నాయి.


**రెనాల్ట్ ట్రైబర్ పై డిస్కౌంట్:**

రెనాల్ట్ నుండి వచ్చిన ఈ సబ్-4 మీటర్ల 7-సీటర్ కారు 2024 తయారీ మోడల్‌పై కంపెనీ రూ. 1 లక్ష వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.50,000 నగదు తగ్గింపు, రూ. 40,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. ఇది కాకుండా 2025 లో తయారు చేసిన మోడల్‌పై కంపెనీ రూ. 50,000 నగదు తగ్గింపును ఇస్తోంది. ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. ఈ ధర ఎక్స్-షోరూమ్ ధర. రెనాల్ట్ ట్రైబర్ 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఇది 72 శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

**రెనాల్ట్ క్విడ్, రెనాల్ట్ కిగర్ పై ఆఫర్లు:**

మే నెలలో కంపెనీ అతి చిన్న, చౌకైన కారు రెనాల్ట్ క్విడ్ కూడా లక్ష రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. ఇది 2024 తయారీ మోడల్‌లో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు, మీరు 2025లో తయారైన కారును కొనుగోలు చేస్తే, మీకు రూ.25,000 తగ్గింపు లభిస్తుంది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, ఇతర పథకాల కింద తగ్గింపులు ఉన్నాయి. ఈ కారు ధర రూ.4.70 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీనికి 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ లభిస్తుంది. ఇది 69 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని టాప్ వేరియంట్ ధర రూ. 6.45 లక్షల వరకు పెరుగుతుంది. మీడియా నివేదికల ప్రకారం.. రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ %ాఖఎ% 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది మాన్యువల్‌లో 72 శక్తిని, ఆటోమేటిక్‌లో 100 %న్రూ% శక్తిని ఉత్పత్తి చేస్తుంది. నిస్సాన్ మాగ్నైట్, హ్యుందాయ్ వెన్యూ లకు ప్రత్యర్థి అయిన ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 11.23 లక్షల వరకు ఉంటుంది.

# పోస్టాఫీసులో అద్భుతమైన స్కీమ్.. ఇందులో డిపాజిట్ చేస్తే రూ.2 లక్షల వడ్డీ




పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్.. పోస్టాఫీసు పొదుపు పథకాలపై మంచి వడ్డీ రేటును పొందవచ్చు. బ్యాంకులతో పోలిస్తే పోస్టాఫీసు వడ్డీ రేట్లు ఇప్పుడు మరింత ఆకర్షణీయంగా మారాయి. పోస్టాఫీసు ఒక పథకం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు నేరుగా రూ.2,24,974 స్థిర వడ్డీ లభిస్తుంది. టీడీ అకౌంట్ (టైమ్ డిపాజిట్) పోస్టాఫీసులో ఓపెన్ చేయవచ్చు. 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన (టైమ్ డిపాజిట్) ఖాతాలు పోస్టాఫీసులో తీసుకోవచ్చు. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం పై 6.9 శాతం, 2 సంవత్సరాల పై 7.0 శాతం, 3 సంవత్సరాల పై 7.1 శాతం, 5 సంవత్సరాల పై 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. మీరు పోస్టాఫీసులో 5 సంవత్సరాల టీడీలో రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 7,24,974 లభిస్తాయి. ఈ మొత్తంలో పెట్టుబడి 5,00,000 తో పాటు వడ్డీ రూ.2,24,974 కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్ రూ.1000 టైమ్ డిపాజిట్ ఖాతాలో డిపాజిట్ చేయవచ్చు. గరిష్ట డిపాజిట్‌పై పరిమితి లేదు. పోస్టాఫీసులో మీరు జమ చేసిన డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుందని గుర్తించుకోవాలి. పోస్టాఫీసు అనేది ఒక ప్రభుత్వ వ్యవస్థ. దీనిని కేంద్రం నిర్వహిస్తుంది. పోస్టాఫీసులో జమ చేసిన ప్రతి డబ్బుకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇటీవలి కాలంలో పెట్టుబడుల పట్ల ప్రజల్లో అవగాహన కూడా పెరిగింది. ప్రజలు తమ డబ్బును పోస్టాఫీసులతో పాటు బ్యాంకులలో కూడా పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంకుల మాదిరిగానే, పోస్టాఫీసులో కూడా అనేక మంచి పథకాలు అమలు అవుతున్నాయి.

# సితారకు నా కూతురికి మధ్య బాండింగ్ అదే!



ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న సినిమా ఎస్ఎస్ఎంబి 29. ఈ సినిమాకి సంబంధించిన భారీ ఈవెంట్ నవంబర్ 15న రామోజీ ఫిలిం సిటీలో జరగనుంది. ఈ ఈవెంట్ మీద సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలానే ఈవెంట్ కి సంబంధించి పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని రాజమౌళి కూడా స్వయంగా ఒక వీడియో బైట్ విడుదల చేశారు. ఈ సినిమా నుంచి అప్డేట్స్ రావట్లేదు అని ఫ్యాన్స్ కంప్లీట్ నిరాశలో ఉండేవాళ్ళు. అయితే ఊహించని విధంగా ఇప్పుడు ఒకదాని తర్వాత ఒక అప్డేట్ ఇస్తూనే ఉన్నారు. ఈ సినిమా నుంచి మొదటగా పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ లుక్ విడుదల చేశారు. ఈ లుక్ పైన చాలా విమర్శలు కూడా వినిపించాయి. కొంతమంది మాత్రం రాజమౌళి ఒక పవర్ఫుల్ విలన్ ను సెట్ చేశాడు అని పాజిటివ్ కామెంట్స్ పెట్టారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా నటిస్తున్న సంగతి తెలిసిందే. మందాకిని అనే పాత్రలో ప్రియాంక ఈ సినిమాలో నటిస్తోంది. జిమ్‌లో కష్టపడుతున్న ముద్దుగుమ్మ కయాదు లోహర్ సితారతో నా కూతురు బాండింగ్ మహేష్ బాబు కూతురు సితార గురించి కొత్తగా పరిచయాలు అవసరం లేదు. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వకముందే ఇంస్టాగ్రామ్ లో చాలామంది ఫాలోవర్స్ ను సాధించుకుంది. అలానే బ్రాండ్ అంబాసిడర్ గా కూడా తను మంచి పేరు సాధించుకుంది. అప్పుడప్పుడు కొన్ని ఈవెంట్స్ లో సితార కనిపిస్తూ ఉంటుంది. ప్రెస్ మీట్ లలో సితార మాట్లాడిన విధానానికి చాలామంది ఫిదా అయిపోయారు. తండ్రి మహేష్ బాబు లాగానే తనకి కూడా సేవా దృక్పథం ఎక్కువ. పిక్‌టాక్ : అందాన్ని రాశి పోసినట్లుగా..! మరోవైపు ప్రియాంక చోప్రా తన కుమార్తె మాల్తీ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు బయటపెట్టింది. మహేష్ బాబు నమ్రత శిరోద్కర్ కుమార్తె సితారా తో ప్రియాంక చోప్రా కుమార్తె మాల్తీ కు ఏర్పడిన బంధాన్ని గురించి చెప్పింది. రీసెంట్ గా జరిగిన ఒక ఇంటర్వ్యూలో, మీరు మాల్తీ ని షూటింగ్ కి తీసుకెళ్తారా అని అడగగా, నేను తీసుకెళ్తాను హైదరాబాద్ మాల్తికి ఫేవరెట్ స్టాప్ అయిపోయింది అని చెప్పింది ప్రియాంక. అంతేకాకుండా తను మహేష్ బాబు కూతురు సితారతో అద్భుతమైన సమయాన్ని గడిపింది అంటూ చెప్పుకొచ్చింది. సంతాన ప్రాప్తిరస్తు: రివ్యూవర్స్ కు విజ్ఞప్తి.. ఆకట్టుకున్న మందాకిని ప్రియాంక చోప్రా మందాకిని అనే పాత్రలో కనిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన లుక్ నిన్ననే విడుదల చేశారు. ఈ లుక్ లో పసుపు కలర్ శారీ కట్టుకొని గన్ ఫైర్ చేస్తూ ఉంటుంది. ఈ లుక్ చూసిన వెంటనే డ్రెస్సెస్ ను రాజమౌళి ఒక స్టైలిష్ జేమ్స్ బాండ్ రోల్ ప్రియాంక చోప్రా కోసం క్రియేట్ చేశారు అనే ఫీలింగ్ వచ్చింది. అయితే అప్డేట్స్ లేవు అనుకుంటున్న తరుణంలో ఎవరు ఊహించని విధంగా సడన్గా ఒక్కొక్క పోస్టర్ ను వదలడం అనేది ఆసక్తిని రేకెత్తించింది. ఈ సినిమాకి సంబంధించిన ఈవెంట్లో సినిమా కథ గురించి రాజమౌళి ఏమైనా రివీల్ చేస్తాడేమో అని చాలామంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు.




# రిలేషన్ కన్ఫర్మ్ చేసిందా?

జాన్వి కపూర్ గత కొంతకాలంగా రిలేషన్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. శిఖర్ పహారియా అనే ఒక వ్యాపారవేత్తతో ప్రేమ వ్యవహారం సాగుతున్నట్లు చాలా కథనాలు వినిపించాయి.

నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ 2018లో విడుదలైన దడక్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. శ్రీదేవి కూతురు కాబట్టి జాన్వీ మీద కూడా విపరీతమైన ఎక్స్పెక్టేషన్స్ ఉంటాయి అనే విషయం తెలిసిందే. పాత్రలకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను కెరియర్ మొదట్లో చేసినా కూడా అవేవీ బాక్స్ ఆఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో సక్సెస్ అందివ్వలేదు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా అద్భుతమైన సక్సెస్ సాధించింది. ఆ సినిమా ద్వారా చాలామంది డిస్ట్రిబ్యూటర్స్ కు విపరీతమైన లాభాలు వచ్చాయి. ఆ సినిమాతోనే తెలుగులో మంచి సక్సెస్ అందుకుంది జాన్వి కపూర్. జిమ్‌లో కష్టపడుతున్న ముద్దుగుమ్మ కయాదు లోహర్ రిలేషన్ కన్ఫామ్ చేసిందా జాన్వి కపూర్ గత కొంతకాలంగా రిలేషన్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. శిఖర్ పహారియా అనే ఒక వ్యాపారవేత్తతో ప్రేమ వ్యవహారం సాగుతున్నట్లు చాలా కథనాలు వినిపించాయి. మరోవైపు శిఖర్ పహారియాకి మంచి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ కూడా ఉంది. కేంద్ర మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ సిండే మనవడు కావడం విశేషం. శిఖర్ పహారియా సోదరుడు వీర్ పహారియా సినిమా రంగంలో నటుడుగా చేస్తున్నాడు. శిఖర్ మాత్రం సినిమాలకు దూరంగా ఉంటూ బిజినెస్ పనులు చూసుకుంటాడు. గతంలో జాన్వీ కపూర్ తో శిఖర్ ఫోటోలు బాగా వైరల్ అయ్యాయి. అయితే వీళ్ళిద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది అని అందరికీ ఒక సందేహం ఉండేది. పిక్‌టాక్ : అందాన్ని రాశి పోసినట్లుగా..! ఈ సందేహాలు అన్నిటికీ కూడా జాన్వికపూర్ మరోసారి కన్ఫామ్ చేసినట్లు అనిపిస్తోంది. బోనికపూర్ బర్త్డే సెలబ్రేషన్స్ వేడుకల్లో ఆ ఫ్యామిలీకి చెందిన వారంతా పాల్గొన్నారు. అయితే వాళ్లలో శిఖర్ పహారియా కూడా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. గెస్ట్ లా కాకుండా ఒక కుటుంబ సభ్యుడి లాగా ఆ ఈవెంట్లో తెలిసి పోయాడు. ఆ ఫోటోలు బట్టి చూస్తే జాన్వి కపూర్ కన్ఫామ్ చేసింది అని అందరూ అనుకుంటున్నారు. రామ్ చరణ్ పెద్ది ఇక ప్రస్తుతం జాన్వి కపూర్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా మీద కూడా విపరీతమైన అంచనాలు ఉన్నాయి. బుచ్చిబాబు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రంగస్థలం సినిమా మించి ఈ సినిమా ఉండబోతుంది అని చాలామంది అంచనా వేస్తున్నారు. బుచ్చిబాబు కూడా మేకింగ్ విషయంలో అసలు కాంప్రమైజ్ లేకుండా చేస్తున్నాడు అని తెలుస్తుంది. ఈ సినిమా మార్చి 2026 లో రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేయనున్నారు.

# ఇప్పటికీ అదే గ్లామ్ షో.. శ్రీయ శరణ్ ఉఫ్.. ఉఫ్..!



శ్రీయ శరణ్ ఇప్పటికీ కూడా తన గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. ఒకప్పుడు సౌత్ లో స్టార్ హీరోలందరితో నటించిన ఈ అమ్మడు పెళ్లి తర్వాత అడపాదడపా సినిమాలు చేస్తుంది. ముఖ్యంగా ఎలాంటి రోల్స్ అయినా చేయడానికి శ్రీయ ఎప్పుడు రెడీగా ఉంటుంది. రీసెంట్ గా మిరాయ్ సినిమాలో ఆమె చేసిన రోల్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఆ సినిమా తర్వాత ఈసారి తన గ్లామర్ తో మెస్మరైజ్ చేయడానికి వస్తుంది అమ్మడు. మెట్రో శిరీష్ లీడ్ రోల్ లో నటిస్తున్న నాన్ వైలెన్స్ సినిమా నుంచి కనకం అనే వీడియో సాంగ్ రిలీజైంది. జిమ్‌లో కష్టపడుతున్న ముద్దుగుమ్మ కయాదు లోహర్ కనకం సాంగ్ లో శ్రీయ గ్లామర్ షో.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలో కనకం సాంగ్ లో శ్రీయ గ్లామర్ షో కుర్రాళ్లను అలరిస్తుంది. ఈ సాంగ్ ను భాస్య శ్రీ రచించిన ఈ పాటను యువన్ శంకర్ రాజా, తేజశ్విని నందిభట్ల ఆలపించారు. ఆనంద కృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ నాన్ వైలెన్స్ సినిమా నుంచి కనకం సాంగ్ యూత్ ఆడియన్స్ ని ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా శ్రీయ గ్లామర్ షో ఆఫ్టర్ లాంగ్ టైం ఆమె ఫ్యాన్స్ ని ఖుషి అయ్యేలా చేస్తుంది అందాన్ని రాశి పోసినట్లుగా..! నాన్ వైలెన్స్ సినిమాలో శ్రీయ స్పెషల్ సాంగ్ కూడా సినిమాకు ప్లస్ అయ్యేలా ఉంది. స్టార్ హీరోయిన్ గా ఒకప్పుడు తన నటనతో ఆడియన్స్ ని మెప్పించిన శ్రీయ ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలు తగ్గించింది. ఐతే కూతురు పుట్టిన తర్వాత కూడా తన లుక్స్ విషయంలో ఏమాత్రం డిజప్పాయింట్ చేయట్లేదు శ్రీయ. అందుకే ఆమెతో ఈ సాంగ్ చేయించారు. కనకం సాంగ్ లో శ్రీయని చూసిన ఆడియన్స్ ఆమె ఇంకా హీరోయిన్ గా కూడా చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నారు. పెళ్లై ఒక పాప పుట్టిన తర్వాత కూడా శ్రీయ తన ఫిజిక్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఐతే ఈ స్పెషల్ సాంగ్ తో శ్రీయ తన క్రేజ్ ని మరోసారి చూపించబోతుంది. నాన్ వైలెన్స్ లో శ్రీయ సాంగ్ ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. మరి ఈ సాంగ్ సినిమాకు ఎంతవరకు ప్లస్ అవుతుంది అన్నది చూడాలి. శ్రీయ మాత్రం సాంగ్స్ మాత్రమే కాదు తనకు సూటయ్యే ఎలాంటి రోల్స్ అయినా చేయడానికి రెడీ అని చెబుతుంది. సీనియర్ స్టార్స్ కి హీరోయిన్స్ దొరకని టైం లో శ్రీయ వారికి బెస్ట్ ఆప్షన్ అయ్యింది. ఐతే ఇప్పుడు సీనియర్స్ తో కూడా స్టార్ హీరోయిన్స్ జతకడుతున్నారు కాబట్టి శ్రీయకు పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని కూడా శ్రీయ వదలకుండా తన టాలెంట్ తో మెప్పిస్తూ వస్తుంది. లేటెస్ట్ గా నాన్ వైలెన్స్ అనే సినిమాలో అమ్మడు స్పెషల్ సాంగ్ తో మరోసారి తన గ్రేస్ చూపించబోతోంది.



## ఊహలు గుసగుసలాడే సినిమాతో పదేళ్ల క్రితం టాలీవుడ్‌లో

మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసింది. స్టార్ హీరోలకు ఈ అమ్మడు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోలేదు. అయినా కూడా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకోవడంలో సఫలం అయింది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం తెల్సిందే. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా అనిపించినప్పటికీ ఆ తర్వాత బరువు తగ్గి సన్నగా నాజూకుగా కనిపించింది. బరువు తగ్గడంతో టాలీవుడ్‌తో పాటు, ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తూ ఉండటంతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ ఉంది. జిమ్‌లో కష్టపడుతున్న ముద్దుగుమ్మ కయాదు లోహర్ అందాల రాశి ఖన్నా టాలీవుడ్‌లో... పేరుకు తగ్గట్టు అందాన్ని రాశి పోసినట్లుగా అనిపించే రాశి ఖన్నా ఆకట్టుకునే రూపంతో అలరిస్తుంది. వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా ఎక్కువ సినిమాలు చేయలేక పోయింది అంటూ ఒక నిరుత్సాహం ఉన్నప్పటికీ టైర్ టూ హీరోలతో ఎక్కువగా సినిమాలు చేయడం ద్వారా మంచి విజయాలను సొంతం చేసుకుంది. తెలుగులో ఆఫర్లు తగ్గుతున్నాయి అనుకున్న సమయంలో కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ ఆఫర్లు రావడం ద్వారా రాశి ఖన్నా కెరీర్ మళ్లీ పుంజుకున్నట్లు అయింది. పదేళ్లు దాటినా కూడా ఇంకా ఫుల్ బిజీగా ఉన్న రాశి ఖన్నా ఎప్పటిలాగే సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ఆకట్టుకునే అందంతో పాటు నటనతో మెప్పించే రాశి ఖన్నా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. సంతాన ప్రాప్తిరస్తు: రివ్యూవర్స్ కు విజ్ఞప్తి.. క్లీవేజ్ షో తో రాశి ఖన్నా షో.. తాజాగా రాశి ఖన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. క్లీ వేజ్ షో తో మతి పోగొడుతూ, లాంగ్ డ్రెస్‌లో రాశి చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ మేకోవర్‌తో పాటు, మేకప్, డ్రెస్‌కి తగ్గట్లుగా హెయిర్ స్టైల్ ఉండటంతో మెరిసి పోతుంది. రాశి ఖన్నా చూపుతో మతి పోగొడుతోంది అంటూ అభిమానులతో పాటు, అంతా కూడా తెగ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఆకట్టుకునే అందంతో పాటు ఎలాంటి ఔట్ ఫిట్‌లో అయినా రాశి ఖన్నా భలేగా ఆకట్టుకుంటుంది. అందుకే రాశి ఖన్నా ఎప్పుడు ఏ ఫోటోలు షేర్ చేసినా కూడా ఆకట్టుకుంటూ ఉంది. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలాంటి ఫోటోలు చూసినప్పుడు స్టార్ హీరోలు ఈమెకు ఆఫర్లు ఇవ్వకుండా తప్పు చేశారు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. రాజమౌళి ఫామ్ హౌస్ లో ప్రియాంక చోప్రా కూతురు సందడి..! ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో రాశి ఖన్నా ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. పవన్ సినిమాలో సెకండ్ హీరోయిన్ అయినప్పటికీ మంచి గుర్తింపు ఉంటుంది. అందుకే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా తర్వాత తప్పకుండా తెలుగులో రాశి ఖన్నాకు స్టార్ హీరోల నుంచి ఆఫర్లు వస్తాయి అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో ఈమె సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు హిందీ సినిమాలు ఉన్నాయి. ఆ సినిమాలు హిట్ అయితే ఉత్తర భారతంలో కూడా కొన్నాళ్ల పాటు రాశి ఖన్నా సందడి కొనసాగే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా తప్పకుండా రాశి ఖన్నా ఆకట్టుకుంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అందాన్ని రాశి పోసినట్లుగా..!




# ఆ సినిమా టాక్‌తో హిట్, కలెక్షన్స్‌తో ఫ్లాప్..!

తాజాగా బాలీవుడ్ నుంచి 'హక్' అనే సినిమా వచ్చింది. ఈ కోర్ట్ రూం డ్రామా మూవీలో ప్రధాన పాత్రలో ఇమ్రాన్ హష్మీ, యామి గౌతమ్‌లు నటించారు.

బాలీవుడ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ముఖ్యంగా మీడియం రేంజ్ సినిమాలను ప్రేక్షకులు కనీసం పట్టించుకోవడం లేదు. ఓటీటీ ప్రభావం పెరిగిన తర్వాత థియేట్రికల్ రిలీజ్ చేయాలంటే నిర్మాతలు భయపడే పరిస్థితి నెలకొంది. సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు వస్తారా లేదా అనే టెన్షన్ కనిపిస్తోంది. గత ఐదు సంవత్సరాలుగా బాలీవుడ్ నుంచి వచ్చే సినిమాల్లో ఎక్కువ శాతం థియేటర్ల వద్ద తీవ్ర నిరాశ ను మిగిల్చిన విషయం తెల్సిందే. కొన్ని సినిమాలు ఆశ్చర్యకరంగా థియేట్రికల్ రిలీజ్ సమయంలో పాజిటివ్ టాక్ దక్కించుకున్నా వసూళ్ల విషయంలో తీవ్రంగా నిరాశ పరిచిన సందర్భాలు ఉన్నాయి. స్టార్ హీరోల సినిమాలు హిట్ టాక్ వస్తే వసూళ్లు నమోదు చేయడం కామన్, కానీ మీడియం రేంజ్ సినిమాలు పర్వాలేదు, హిట్ అనే టాక్ దక్కించుకున్నా కూడా కొన్ని సినిమాలు మినిమం వసూళ్లు రాబట్టలేక పోవడం జరిగింది. జిమ్‌లో కష్టపడుతున్న ముద్దుగుమ్మ కయాదు లోహర్ ఇమ్రాన్ హష్మీ హక్ సినిమా టాక్.. తాజాగా బాలీవుడ్ నుంచి 'హక్' అనే సినిమా వచ్చింది. ఈ కోర్ట్ రూం డ్రామా మూవీలో ప్రధాన పాత్రలో ఇమ్రాన్ హష్మీ, యామి గౌతమ్‌లు నటించారు. సినిమా ప్రారంభం సమయంలోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఈ సినిమా గురించి చర్చ జరిగింది. విడుదల సమయంలో మీడియాలోనూ ఈ సినిమా గురించి మంచి పబ్లిసిటీ కనిపించింది. దాంతో సినిమాకు మినిమం ఓపెనింగ్ దక్కుతుందని అంతా భావించారు. కానీ మొదటి రోజు రూ.2 కోట్లు రాబట్టేందుకు హక్ కిందా మీదా పడ్డట్లు అయింది. సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్ వరకు పుంజుకుంటుందని అంతా భావించారు. కానీ అది కూడా జరగలేదు. సినిమా వీకెండ్ పూర్తి అయ్యేప్పటికి కనీసం రూ.10 కోట్లను కూడా రాబట్టలేకపోయింది. లాంగ్ రన్‌లో ఈ సినిమా కనీసం రూ.20 కోట్లు అయినా రాబడుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పిక్‌టాక్ : అందాన్ని రాశి పోసినట్లుగా..! బాలీవుడ్‌లో మీడియం రేంజ్ మూవీస్ కలెక్షన్స్ ఒకప్పుడు హీరోగా వరుస విజయాలను సొంతం చేసుకున్న ఇమ్రాన్ హష్మీ నటించిన సినిమా కావడంతో పాటు, మంచి కంటెంట్ ఓరియంటెడ్ సినిమా అంటూ ప్రచారం చేయడంతో హక్ సినిమాపై ఆసక్తి పెరిగింది. కానీ సినిమాకు రావాల్సిన వసూళ్లు మాత్రం దక్కలేదు. సౌత్‌లో సినిమాలకు పాజిటివ్ టాక్ వస్తే మినిమం వసూళ్లు నమోదు అవుతాయి. కానీ హక్ సినిమాకు హిట్ టాక్ వచ్చినా కూడా మినిమం వసూళ్లు కాదు కదా, కనీసం ఫ్లాప్ మూవీకి వచ్చే వసూళ్లు కూడా నమోదు కావడం లేదు అనేది హిందీ బాక్సాఫీస్ వర్గాల అభిప్రాయం. ఈ మధ్య కాలంలో హిందీలో ఇలాంటి ఫలితాలు రెగ్యులర్‌గా పునరావృతం అవుతూనే ఉన్నాయి. వరుసగా వస్తున్న ఫ్లాప్స్ తో మీడియం రేంజ్ సినిమాలను విడుదల చేయడానికి నిర్మాతలు భయపడే పరిస్థితి వచ్చింది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుతున్నారు. సంతాన ప్రాప్తిరస్తు: రివ్యూవర్స్ కు విజ్ఞప్తి.. ఇమ్రాన్ హష్మీ గత 15 ఏళ్లుగా... 1985లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. మొహమ్మద్ అహ్మద్ ఖాన్ వర్సెస్ షా బానో బేగం కేసు నుంచి ప్రేరణ పొంది ఈ సినిమాను రూపొందించినట్లు చెబుతున్నారు. మహిళల హక్కులు హరించే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారు అని, వ్యక్తిగత చట్టాలకు సంబంధించిన కీలక విషయాలపై అప్పట్లో జరిగిన వివాదం నేపథ్యంలో హక్ సినిమా రూపొందింది. యదార్థ సంఘటనలకు కల్పిత పాత్రలు జోడించి, కల్పిత స్క్రీన్‌ప్లే జోడించి దర్శకుడు సుపర్ణ్ వర్మ తీసిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకుంది. కానీ వసూళ్ల పరంగా మాత్రం నిరాశ మిగల్చడంతో టాక్ పరంగా హిట్, వసూళ్ల పరంగా ఫ్లాప్ అంటూ హక్ సినిమాను గురించి కొందరు సోషల్ మీడియాలో విశ్లేషిస్తున్నారు. ఇక ఇమ్రాన్ హష్మీ గత 15 ఏళ్లలో ఒక్క హిట్ కూడా దక్కించుకోలేక పోయాడు. ఆయన ఫ్యాన్స్ మరో సినిమా కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.



# విజయ్ పై కామెంట్స్.. బండ్లకు ఎస్కేఎన్ కౌంటర్ ఇచ్చారా?



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ గురించి అందరికీ తెలిసిందే. తొలుత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఆయన.. ఇప్పుడు టాప్ హీరోల్లో ఒకరిగా నిలిచారు. పలు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. ప్రత్యేక ఫ్యాన్ బేస్ ను కూడా సంపాదించుకున్నారు. ప్రస్తుతం అటు సినిమాలు.. ఇటు బిజినెస్ లతో బిజీగా బిజీగా గడుపుతున్నారు. అయితే విజయ్ స్టైల్ అండ్ స్వాగ్ సెపరేట్ గా ఉంటుంది. ఎప్పుడు చూసినా చాలా స్పెషల్ గా కనిపిస్తుంటారు. యూనిక్ గా ఉంటారు. రీసెంట్ గా ఆయనపై బండ్ల గణేష్ పరోక్షంగా వ్యాఖ్యలు చేశారని విజయ్ ఫ్యాన్స్ మండిపడ్డారు. తాను విజయ్ ను ఉద్దేశించి కామెంట్స్ చేయలేదని గణేష్ వివరణ ఇచ్చినా అభిమానులు నమ్మలేదు! జిమ్‌లో కష్టపడుతున్న ముద్దుగుమ్మ కయాదు లోహర్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కే- ర్యాంప్ ఈవెంట్ కు వచ్చిన బండ్ల గణేష్.. కొంతమంది ఒకట్రెండు హిట్లు కొట్టగానే లూసు ఫ్యాంట్లు, కళ్ళజోడు పెట్టుకుంటారని వ్యాఖ్యానించారు. వెరైటీ చెప్పులు వేసుకుని వాట్సాప్ అంటూ కాస్త ఓవర్ యాక్షన్ చేస్తారని అన్నారు. దీంతో విజయ్ టార్గెట్ గా ఆయన మాట్లాడారని అంతా అనుకున్నారు. అయితే ఇప్పుడు విజయ్ దేవరకొండపై ఎస్కేఎన్ చేసిన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బండ్ల గణేష్ కు కౌంటర్ ఇచ్చినట్లు అనిపిస్తోంది. రీసెంట్ గా రష్మిక మందన్న నటించిన ది గర్ల్ ఫ్రెండ్ మూవీ సక్సెస్ మీట్ కు విజయ్ చీఫ్ గెస్ట్ గా వచ్చారు. ఆ సమయంలో ఎస్కేఎన్.. ఆయన కోసం వేదికపై పలు వ్యాఖ్యలు చేశారు. పిక్‌టాక్ : అందాన్ని రాశి పోసినట్లుగా..! రాజు అప్పుడప్పుడు కనిపించకపోవచ్చు కానీ ప్రిన్స్ ప్రిన్సే తెలిపారు. సింహం అడవిలో ఉన్నా, బోనులో ఉన్నా సింహమేనని అన్నారు. తనకు విజయ్ పడే కష్టమేంటో మొత్తం తెలుసని తెలిపారు. ఆయన లైనప్ ద్వారా మరి కొన్ని నెలల్లో బాక్సాఫీస్ ను షేక్ చేస్తారని వ్యాఖ్యానించారు. ఒక్కసారి కొడితే ఫ్లూక్ అంటారని చెప్పుకొచ్చారు. రెండోసారి కొడితే ఫేక్ అంటారని, మూడోసారి కొడితే దాన్ని ఇండస్ట్రీ షేక్ అంటారని విజయ్ పై ప్రశంసలు కురిపించారు. ఆయన పోస్టర్ వేసి.. టీజర్, ట్రైలర్ వేయకున్నా చాలు ది విజయ్ దేవరకొండ అనే పేరు కనపడితే... ఓపెనింగ్, బాక్సాఫీస్ పగలిపోద్ది అని తెలిపారు. అది విజయ్ దేవరకొండ స్టామినా అంటూ కొనియాడారు. అలా బండ్ల గణేష్ కు ఎస్కేఎన్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. మరి బండ్ల ఏమైనా రెస్పాండ్ అవుతారేమో చూడాలి.

Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDYon behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co